

మీ లక్ష్యం ఏమిటి, మీకు ఏం కావాలి, మీరు రోజంతా ఎలా గడుపుతున్నారు? రోజు మొత్తం 24 గంటలలో బాబా కోసం ఎంత సమయం మన జీవితాలలో వెచ్చిస్తున్నాం? మనం ఎంత సమయాన్ని బాబా తీసుకునేందుకు అనుమతించాం? దాని గురించి ఆలోచించండి. బాబా కోసం ఎక్కువ కిటికీలు తెరిచి పెట్టుకోండి, బాబా కోసం ఎక్కువ మార్గాలను ఏర్పరచుకోండి. ఆయన లోపలికి రావడానికి వీలుగా ఎన్నో మార్గాలను తయారుచేసుకోండి. నేను అటువంటి సత్సంగాన్ని ఇష్టపడతాను. అంతేగానీ, ఏదో తంతులాగా, పద్మాసనం వేసుకుని, కళ్ళు మూసుకుని మరో క్రొత్త భంగిమలో నిద్రపోయి వెళ్ళిపోవడం కాదు, అలా ఉండకూడదు. సత్సంగాన్ని చురుకుగా ఉత్సాహంగా ఉండనివ్వండి. ప్రతిరోజూ డైరీ వ్రాసుకోండి. ఊరకే వ్రాసుకోవడం మాత్రమే కాదు - మరలా దానిని ఒక తంతులాగా మార్చకండి. (గురువుగారు నవ్వుతూ...) మనం ఎంత మేరకు ముందుకెళ్ళాం? మన లక్ష్యం నుండి, మన మార్గం నుండి మనల్ని దూరం చేసే పనులేం చేశాం? ఇలా మనసులో ఆలోచించుకోమని నా ఉద్దేశ్యం. విశ్రమించవద్దు! నేను చెబుతున్న దానిలోని సారాంశం ఇదే. పట్టు వదలవద్దు. - శ్రీబాబూజీ

శ్రీసచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహారాజ్ కీ జై! సద్గురు శ్రీసాయినాథుని శరద్బాబూజీ కీ జై!



# గురుకృప

శ్రీరామనవమి సంచిక



## నైవేద్యం

ఇది బాబా ప్రధానంగా గుర్తు పెట్టుకోమని చెప్పినటువంటి ఒక విషయం. ఆయన ఏమన్నారంటే, "ఎవరైతే నాకు పెట్టకుండా ఏమీ తినరో–వాళ్ళకు నేను బానిసను. వాళ్ళను రక్షించడానికి నా తలనైనా ఇస్తా" అని. దాన్ని మాత్రం ఆయన చాలా ఎక్కువ నొక్కి మరీ చెప్పేవారు. ఆ నైవేద్యమనేటువంటి దాన్ని గురించే ఎందుకని?

మన ఆలోచనల్లో మనకు ఎక్కువ వీక్‌నెస్‌గా ఉండేటువంటి అంశం ఏమిటనంటే – తిండి గురించే. ఎందుకని? మనలను నిలబెట్టేటువంటిది ఆహారం కనుక, ఆహారానికి సంబంధించినటువంటి ఆలోచనలు మనకు ఎక్కువ వస్తూ ఉంటాయి. ఇది తింటే బాగుండును, అది తింటే బాగుండును అని. అందుకనే వేమన అన్నారు, "జిహ్వ రుచుల చేత జీవుండు చెడునయా" అని!

మనం మామూలుగా చాలా తేలిక అనుకుంటాం జిహ్వను జయించడం. కానీ ఆలోచిస్తే మాత్రం అంత తేలిక కాదది. ఏమి తింటున్నా, మనం మంచినీళ్ళు త్రాగుతున్నా సరే, ఒక్కసారి ఇది బాబాకు నైవేద్యం పెడుతున్నాం, ఆయన యొక్క ప్రసాదం ఇది, ఆయన యొక్క ఉచ్ఛిష్టం, ఆయన యొక్క నైవేద్యం అనుకొని తినేసెయ్యడం. మనం తినే ప్రతి ఒక్కటి కూడానూ ఆయన నైవేద్యమే అవుతుంది. మనం ఏమి తింటున్నా సరే, అది ఆయనకు పెట్టడమే. అన్ని జీవుల్లోనూ ఉండి తినేటువంటిది ఆయనే. మంచినీళ్ళు త్రాగుతున్నా సరే, ఒక్కసారి మనసులో. దానికి పెద్ద ఫోజు ఇవ్వాల్సిన అవసరం లేదు. మంచినీళ్ళు అక్కడ గ్లాసులో పెట్టుకొని, ఒక్కసారి కళ్ళు మూసుకొని, దానికి నిటారుగా కూర్చొని ఏదో ఒక మంత్రం చదివి, 'అమృతమస్తు అమృతోపస్మరణమితి స్వాహా' అనుకొని... దానికి ఇవన్నీ చెయ్యాల్సిన అవసరం లేదు.

గ్లాసు చేతికి తీసుకుంటుండగానే మన మనసులో ఒక భావన వచ్చేస్తుంది, ఇది బాబా తీర్థం, ఇది బాబా యొక్క పాదతీర్థం అని. గ్లాసు ఇక్కడి నుంచి నోటికొచ్చేటప్పటికి ఈ భావన అయిపోతుంది. చూసేటటువంటి వాడికి ఏమీ అర్థం కాదు. మనం అసలు నైవేద్యం పెట్టామన్న విషయం కూడా అర్థం కాకూడదు.

*(మిగతా 29వ పేజీలో)*



అవసరం లేదు. భౌతికంగా మనం రుచి చూడాల్సిన అవసరం లేదు. మానసికంగా రుచిని చూసేస్తున్నాం, మనం ప్రతి పదార్థాన్ని ఆ రకంగా ప్రతి పదార్థాన్ని ఎంగిలి చేస్తున్నాం. దాన్ని బాబాకు పెట్టడం ఎంతవరకు సముచితం? కాబట్టి ముందు అది కూడా పోవాలి. దాని యొక్క రుచిని మనసు ఊహించకుండా ఉండేటువంటి స్థితి మనకు రావాలి. దీనికి ఇందాక నేను చెప్పినటువంటిది ఏది తిన్నా, ఏది చూసినా సరే ఇది బాబా యొక్క ప్రసాదం అని మనసులో అనుకోవడంతో మనం తిన్న ప్రతి ఒక్కటీ బాబా ప్రసాదమే అవుతుంది.

బాబాకు రోజూ మనం భిక్ష పెట్టినటువంటి ఫలితం వస్తుంది. బాబా ప్రసాదం మనలోకి పోయినందువల్ల మనలో ఉండేటువంటి ఆలోచనలన్నీ కూడానూ మంచి ఆలోచనలు, బాబాకు సంబంధించిన ఆలోచనలే వస్తాయి. ఎందుకని?

మనకు ఆలోచనలు తెచ్చేటువంటిది, ఇచ్చేటువంటిది ఏమిటనంటే, ఆహారమే! ఆహారం సరిగ్గా ఉంటే ఆలోచనలు సరిగ్గా ఉంటాయి. కాబట్టి బాబా ప్రసాదమే తింటున్నట్లయితే పవిత్రమైనటువంటి ఆలోచనలు మనలోనుండి రావడం మొదలవుతాయి. బాబాకు సంబంధించిన ఆలోచనలే వస్తాయి. మనలో ఉండేటువంటి బలహీనతలన్నీ కూడానూ మాసిపోతాయి. ఇట్లా మనం చేసేటటువంటి ప్రతి పని కూడాను బాబా యొక్క సేవ క్రిందనే మనం మలచుకోవడంలో ఉంటుంది. అప్పుడు **సాధనలోనే జీవితం భాగమవుతుంది.** ఇంక మనం దేన్ని గురించి ఆలోచించాల్సిన పనుండదు. మనలను గురించి ఆయన ఆలోచిస్తుంటారు. మనకు కష్టం వచ్చే ప్రశ్నే లేదిక. ఈ రకంగా నేను చెప్పిన ప్రకారంగా ఎవరైతే చేస్తారో వాళ్ళకు కష్టం, లోటు అనేటువంటిది ఉంది అనే ప్రశ్నే లేదసలు. అన్నీ ఇంక ఆయనే చూసుకుంటారు. ఆయనకు అన్నింటికంటే మనం అత్యంత ప్రీతిపాత్రులమవుతాం.

*–శ్రీబాబూజీ*



చాలు. ఊరగాయ అనే పేరు చెప్పామనుకోండి, లేకపోతే ఫలానా పచ్చడి అనే పేరు చెప్పామనుకోండి. వెంటనే ఆ పచ్చడి యొక్క రుచిని మనసు ఊహించి, నోట్లో నీళ్లూరతాయి తలచుకుంటేనే. మనం నైవేద్యం పెట్టేది ఏమిటనంటే మనం రుచిని ఊహిస్తామే, రుచిని గురించి మనసులో ఊహ వస్తుంది, ఈ ఊహాభాగమే భగవంతుడు తీసుకునేది. **మనం ఏ పదార్థాన్ని చూసినా సరే, ముందు రుచిని ఊహించకుండా ఉండగలగాలి. అప్పుడే నైవేద్యం సరిగ్గా పెట్టడం వీలుపడుతుంది మనకు.**

అది సాధన చేసి మనసు మీద అద్భుతమైనటువంటి అదుపు ఉండేటువంటి వాళ్ళుగా పూజారులు ఉండాలి కనుక, అటువంటి వాళ్ళకు ఆ భావం కలగదు. కనుక వాళ్ళు మాత్రమే పెట్టి ఆ తరువాత ప్రసాదంగా అందరికీ పంచడం అనేటువంటి ఆచారం మనకొచ్చింది ఆలయాల్లో. ఇది మనం కూడా "ఇది బాబా ప్రసాదం, ఇది బాబా తినాలి, మనం ముందుగానే రుచిని ఊహించకూడదు" అనే భావంతో మనం ప్రతి పదార్థాన్నిగానీ చూసినట్లయితే ముందు మన జిహ్వమీద మనకు కంట్రోల్ వస్తుంది. రెండు... మనం పెట్టింది నిజంగా అప్పుడు బాబాకు అందుతుంది. ఇట్లా చేసుకుంటూ, చేసుకుంటూ, చేసుకుంటూపోగా నిజంగా బాబాకు అందడం అనేటువంటిది మనకు అభ్యాసమవుతుంది.

మనకు అభ్యాసమైందా? లేదా? అని చూసుకునేదానికి గీటురాయి ఇదే! ఏ పదార్థాన్ని తలచుకొన్నా, ఏ పదార్థాన్ని గురించి విన్నా, ఏ పదార్థాన్ని చూసినా సరే, ఒక రాయిని చూసినట్లో, రప్పను చూసినట్లో ఉండాలి. రాయిని చూస్తే రాయి రుచిని ఊహిస్తామా మన మనసులో? ఈ లోపల అసలు దాని రుచి మీదకే పోకూడదు. ఆ ఆలోచనే రాకూడదు. అప్పుడు బాబా దగ్గరకి తీసుకెళ్ళి నైవేద్యం పెడితే, ఆ తరువాత దాని రుచి మన మనసుకు రావాలి.

**పోగా పోగా ఎట్లా వస్తుందనంటే, ఇదిగానీ అభ్యాసం చేస్తూ చేస్తూ చేస్తూపోగా భగవంతుడికి నైవేద్యం పెట్టినటువంటి పదార్థాన్ని చూస్తేనే మనకు దాని రుచి జ్ఞాపకం వస్తుంది.** కొంతకాలం పోయిన తరువాత రుచి జ్ఞాపకం వచ్చిందనంటే, ఇది నైవేద్యం పెట్టిన పదార్థమే అని అనిపించాలి. ఇక రుచి మనకు జ్ఞాపకం రాగానే ఎంగిలి అయిపోయింది. ఇంక ఆయనకు నైవేద్యం పెట్టాల్సిన



సంపుటి : 22
సంచిక : 2

ఏప్రిల్ 13
2019



గురుకృప




# సాయివంటి దైవంబు లేడోయి... లేడోయి...

ప్రజలందరి నోట సాయినామం పలకాలి!
సర్వత్రా సాయిరూపం రంజిల్లాలి!
ముజ్జగాలు సాయి మహిమతో ముప్పిరిగొనాలి!
సాయిపద రవళులు మన హృదయకుహరంలోని నిశ్శబ్దనిశీథిలో
ప్రతిధ్వనించాలి. ప్రణవనాద వీచికల్లా సాయిజ్ఞానసౌరభాలు
సర్వత్రా వ్యాపించాలి. ఆ సుజ్ఞానసౌరభాల ఆస్వాదనలో
మన మనసులు మత్తెక్కాలి!
సాయి ప్రేమామృతధారలు అంతటా నిరంతరం వర్షించాలి!
ఆ ప్రేమామృతధారలలో తడుస్తూ, ఆ జ్ఞానసౌరభాల మత్తులో
ఆనందంగా నర్తిస్తూ 'సాయివంటి దైవంబు లేడోయి లేడోయి!'
అని అందరూ ఏకకంఠంతో గానం చేయాలి!
అదే నా ఆశ, ఆశయం, ఆకాంక్ష! అదొక మధురస్వప్నం.
ఆ స్వప్నసాఫల్యం కోసం శ్రీసాయినాథుని అనన్యప్రేమతో ఆర్ద్రతతో
ప్రార్థించడమే మనం చేయగలిగింది, చేయవలసింది.

\- శ్రీబాబూజీ

## లోపలి పేజీలలో



పథగామి - గురుకృప 4
భక్తితో సమర్పించు చాలు... -పార్థసారథి ప్రవచనాలు 8
దర్శనం - శరచ్చంద్రికలు 11
గురుకృపాలహరి - గురుకృప 18
విశ్వసించిన వారికి విశ్వమంత - భీమిలిరాజు 24
చేతికొచ్చిన మిర్చి ... - ఉమారాజేందర్ 27

నిర్వహణ : గురూజీ ఆశీస్సులతో - గురుబంధువులు

GURUKRUPA

Printed at : Ramakrishna Printers, Visakhapatnam. Web : www.gurukrupa.info



# పథగామి

ఇప్పుడే అందినవార్త – అంతరిక్ష అన్వేషణ పూర్తిస్థాయి ఊపందుకొని క్రొత్తపుంతలు త్రొక్కుతూ ఎన్నో నూతన ఆవిష్కరణలకు నాందీ ప్రస్తావన కాబోతోంది. నిజమే! ఇక అంతరంగ అన్వేషణ కూడా పూర్తిస్థాయిలో జరగవలసిన సమయం ఆసన్నమైంది. ఎవరికి వారు తమ అంతరంగాన్ని 'విశ్లేషణ' చేసుకుంటే, 'అన్వేషణ' ఆరంభమైతే – 'లక్ష్యం' ఎరుకకు వస్తుంది. 'లక్ష్యం'–ఎవరికి వారిదే అయిన, చేరాలనుకుంటున్న, పొందాలనుకుంటున్న ప్రాప్తిస్థానం. శ్రీసాయిభక్తులుగా ఏది మన లక్ష్యం? ఏది మనం చేరవలసిన గమ్యం? సర్వావస్థలలోనూ 'ఆనందం'గా ఉండటం మన లక్ష్యమా? "నన్ను ఆనందస్వరూపంగా ధ్యానించు" అంటూ 'ఆనందా'నికి మూర్తిమత్త్వం తానేనంటూ చెప్పక చెప్పిన శ్రీసాయిచరణాలు చేరడమే మన గమ్యమా? ఆలోచిద్దాం. ఎక్కడున్నాం మనం? "తదు నాత్యేతి కశ్చన, ఏతద్వైతత్" – దీనిని అతిక్రమించి కాని, అధిగమించి కానీ ఏదీ పోజాలదు అంటుంది కఠోపనిషత్తు. చరాచర జగత్తులోని అన్ని జీవులలోనూ 'నేనే' ఉన్నాను అని నిదర్శనాపూర్వకంగా దర్శనమిచ్చిన సద్గురుసామ్రాట్ శ్రీసాయి చెంతన ఉన్నామని గుర్తుంచుకుందాం. "అభీః" – జంకులేకుండా ఉండటం అనే అంశాన్ని కేవలం ఉపనిషత్తులలో మాత్రమే ఉటంకించడం జరిగింది. అలాంటిది కేవలం బిడ్డలు ఇల్లు చేరడానికి ఇబ్బందిగా ఉందని 'వర్షం' పడకుండా శాసించగలిగే జంకులేని సమర్థత్వం. "యస్తు సర్వాణి భూతాని ఆత్మ న్యేవానుపశ్యతి ఎవడు సర్వభూతములను తన ఆత్మకన్నా భిన్నం కాదని చూస్తాడో అతడు ఆ కారణం చేత ఎవరినీ ద్వేషింపడు అంటుంది విజ్ఞతా శిఖరం ఈశోపనిషత్తు – అట్టి సర్వవ్యాపకత్వం". అక్కడితో ఆగిపోక "సమస్తంలోనూ ఏకమైన పరమపురుషుడు తానేనని, జీవప్రకృతియందు స్పందించే హృదయం కూడా తానేనని" ఎన్నో లీలల ద్వారా తన విరాట్ స్వరూపాన్ని దర్శింపచేసిన సర్వజ్ఞులు శ్రీసాయిబాబా. ద్వాపరయుగంలో జగద్గురువు శ్రీకృష్ణుడు అర్హత, అవసరాల అనుగుణంగా అర్జునునికి తన విరాట్ సందర్శనమిస్తే, ఈనాడు సద్గురుసామ్రాట్ శ్రీసాయి మన స్థాయికి దిగివచ్చి అన్ని జీవులలోనూ నేనే ఉన్నానని తెలియచెప్పి, 'అడ్డుగోడ'ను కూలిస్తే చాలు, "నేనే నీవు" అని తెలుసుకుంటావు అని సద్దర్శనమిచ్చారు. శ్రీసాయితో ఉన్న ఋణానుబంధం, శ్రీబాబూజీ చెంతన కరుణానుబంధమై, గురుదేవులు మన చేయిపట్టి నడిపించి, శ్రీసాయిచరణాలే మన గమ్యమని, సద్గురుచరణాలు చేరడమే మన లక్ష్యమని తమ ఆచరణాత్మక జీవనం ద్వారా బహుధా తెలియచెప్పారు. ఎన్ని జన్మల ఋణమో శ్రీసాయి





(నైవేద్యం 2వ పేజీ తరువాయి) భోంచేస్తున్నాము, నీళ్ళు తీసుకుని వచ్చి ఇట్లా పోసి, ఇట్లా త్రిప్పి... ఈ తంతంతా చెయ్యాల్సిన అవసరమేమీ లేదు. తంతే మిగులుతుంది మనకు.

మనసులో ఆ భావం... "ఇది బాబా ప్రసాదం, బాబా పెడితే నేను తినాలి, అందరికీ అన్నీ ఇచ్చేవాణ్ణి నేనే అన్నారాయన, ఈ రోజున ఈ రూపంలో నాకు అన్నం పెట్టారాయన. ఇది ఆయన ప్రసాదం, ఆయన యొక్క ఉచ్ఛిష్టం, ఆయన తినగా మిగిలినటువంటి ఉచ్ఛిష్టం" అనే భావంతో తింటాం. భావం ఎక్కడైతే ఉందో అక్కడ ఫలితమూ ఉంటుంది. రోజూ మన ఇంటికి బాబాను పిలిచి, ఆయనకు సేవ చేసి, ఆయనకు భిక్ష పెట్టినటువంటి పుణ్యం మనకు వస్తుంది. ఆయనతో ఋణానుబంధం పెరుగుతుంది. రోజూ ఆయన మన ఇంటికి వచ్చి భిక్ష చేస్తుంటే మనకు ఎంత ఋణానుబంధం పెరుగుతుంది? బాయజాబాయి ఇంటికి ఆయన రోజూ భిక్షకు వచ్చేవారు. ఆయన ఎట్లా చూసుకున్నారు ఆమెనుగానీ, తాత్యాకోతేనుగానీ? ఎప్పుడో రెండు రొట్టెలు పెట్టినటువంటి దానికి ఆయన రోజూ ముప్పై ఐదు రూపాయలు ఇచ్చారు తరువాత ఆ రోజుల్లో. లక్షాధికారులు, కోటీశ్వరులూ అయినారు. ఎందుకని? బాబాకు ఒక ప్రిన్సిపుల్ ఉంది– **"నాకెవరైనా సరే ఒక్క రూపాయి ఇస్తే నేను తిరిగి వాడికి పది రూపాయలు ఇవ్వాలి"** అని. ఆయన చేసిన ప్రతిజ్ఞ అది.

ఇక మనం రోజూ భిక్షగానీ పెట్టినట్లయితే అంతకు పదింతలు మనకు దేనికీ లోటు ఉండకుండా ఆయన చూసుకుంటారు. ఈ నైవేద్యం సరిగ్గా పెట్టినట్లు ఎట్లా లెక్కంటే, మనం మామూలుగా ఆలయాల్లో చూస్తూ ఉంటాం.... ముందు ఎవరో ఒక పూజారి తయారుచేస్తాడు అన్నం, ఆ బాలభోగమో, లేకపోతే మహానైవేద్యమో ఏదో ఒకటి. దానికి పెద్ద మూత ఒకటి వేస్తారు. అది తీసుకొచ్చి విగ్రహం ముందు పెడతారు. కర్టెన్ ఒకటి వేస్తారు. నైవేద్యం పెట్టిన తరువాత తీస్తారు. అసలు ఏంటి ఈ రోజు ప్రసాదం అనేటువంటిది, అప్పటిదాకా సస్పెన్స్‌లో ఉంటుంది. ఎవరికీ అర్థం కాదు, ఎవరూ చూడకూడదు, ఎవరి దృష్టి దానిమీద పడకూడదు. అది అర్థరహితంగా పెట్టిన ఆచారం కాదు. శాస్త్రం ఏమి చెప్తుందంటే, మహాత్ములు ఏం చెప్పారంటే... మనం ఒక పదార్థాన్ని చూసినప్పుడు ఆ పదార్థం యొక్క రుచిని మనం ఊహిస్తాం. చూడనక్కరలేదు, విన్నా



వచ్చిన రైతులకు కూడా ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఎంతో జాగ్రత్తగా మమ్మల్ని కాపాడారు. నిస్సహాయస్థితిలో మము ఆదుకునేది మీరే కదా! అనుక్షణం తోడుండేది మీరే కదా! అడిగినది, అడగనిది, అవసరమైనది మాకు అందించేది మీరే కదా! గురుదేవా మీకు ఏమిచ్చి ఈ ఋణం తీర్చుకోగలం తండ్రీ! ఆనందభాష్పాల పుష్పాలను మీ చరణాల చెంత సమర్పించుకోవడం తప్ప!

**– ఉమారాజేందర్, హైదరాబాద్**

## అభయసాయి శతకంలో సద్గురు అభయం

అభయసాయి శతకకర్త శ్రీ సుబ్బకవిగారు (శ్రీసుబ్బారావు, R.T.C., Chennai) సాయిపథం పత్రిక మే 2001 సంచికలో ప్రచురణార్థం తాము రచించిన ఈ క్రింది పద్యం అందచేశారట.

*చింత ఏల మనకు గురువు చెంత యున్న*
*సంచితాల నెల్ల* ***సరిగ*** *చేయు*
*సతము గురువె భువిని సత్యమని తెలియ*
*కావు మమ్ము సాయి అభయదాయి!*

*ఆ పద్యాన్ని గురుదేవులకు చూపగా, ఆయన పద్యంలోని 'సరిగ' అన్న పదాన్ని* Strike off *చేసి, 'సున్న' అని* replace *చేసారట.*

*చింత ఏల మనకు గురువు చెంతయున్న*
*సంచితాల నెల్ల* ***సున్న*** *చేయు*
*సతము గురువె భువిని సత్యమని తెలియ*
*కావు మమ్ము సాయి అభయదాయి!*

*ఆ విధంగా సద్గురు పాదాలనాశ్రయించి, శరణాగతి చెందినవారి సంచిత కర్మలు ఎంతటివైనా సరే ... అవి కరిగి... తరిగి సున్నా అవ్వవలసిందే అని చెప్పకనే చెప్పారు గురుదేవులు.*

*అందుకే అది అభయసాయి శతకంలో ద్యోతకమైన సద్గురు అభయం*
*ఆ మంగళ చరణ కమలాంకిత జీవితాలలో ఆనంద తన్మయోదయం*

*– శేఖర్, చెన్నై*





సద్గురుచంద్రుని అత్యుత్తమ విశ్వవిద్యాలయంలో స్థానం లభించింది. మనలను ఉద్ధరించి, ఉత్తీర్ణులను చేయడానికి వారు సదా అప్రమత్తమై, సిద్ధంగా ఉన్నారు.

**వనరులు పుష్కలం – ఉపయోగించుకోక నిష్ఫలం :**

మనలను ఉద్ధరించి, ఉత్తీర్ణులను చేయ గురువు సంసిద్ధంగానే ఉన్నారు. మనం ఎలా ఉన్నాము? వారి బోధనలను గ్రహించడం, అవగాహన చేసుకోవడంతో ఆగిపోతున్నామా? అనుసరిస్తున్నామా? సద్గురుపథాన్ని నమ్మడం, అంగీకరించడం, అవగాహన చేసుకోవడంతో ఉన్నతి కల్గదు. ఆకలిస్తోందన్న ఆలోచనతో ఆకలి తీరదు కదా! అన్నం తింటేనే ఆకలి తీరుతుంది. ఆచరించి చూస్తే ఆ మహితాత్ముని విలువ తెలుస్తుంది. ఆకలి తీర్చిన వాని పట్ల "అన్నదాతా! సుఖీభవ" అన్న కృతజ్ఞత ఎలా వ్యక్తమవుతుందో, అలాగే సద్గురుపథం మన స్వభావంలో ఇంకి, మన జీవనవిధానం మారిననాడు "ఆనందప్రదాతా! అనంతనమస్సులు" అన్న కృతజ్ఞత వ్యక్తమవుతుంది. బీడువారిన, వర్షాభావంతో అలమటించిన భూమిలో ఒక చిన్నపాటి వర్షం కురిస్తే, ఆ నీరు భూమిలో ఇంకితే–పక్షులు విసిరిన విత్తులే వృక్షాలు కాగలిగితే, మట్టి స్వభావం మారగలిగితే, బీడు భూములు సారవంతమవగలిగితే, మన మనోమరుభూముల మాలిన్యాన్ని కడిగి, అనుగ్రహవర్షంతో సారవంతం చేసి, తమ లీలాప్రబోధాల ద్వారా ఫలసాయమిచ్చే విత్తులు నాటిన ఆ మహితాత్ముని కరుణను ఎంతని చెప్పుకోగలం? ఇక్కడ ఇబ్బందల్లా మొక్కల నడుమ పెరుగుతున్న కలుపులను తీసేసుకోకపోవడం. అదే భూమి, అవే వనరులు–కలుపులు తీసేస్తే మిగిలేవి అనుగ్రహఫలాలు–అశ్రద్ధ వహించి, ఏమారితే మిగిలేవి వైఫల్యాలు. ఒక ప్రవచనమో, ఒక అనుగ్రహభాషణమో ఉందంటే నాలుగు మంచిమాటలు విందాము అనుకుంటూ, ఒక అడుగు ముందుకేసి పుణ్యం వస్తుందని ఆలోచిస్తున్నామేగాని, "విన్నాం అంటే అలా ఉందాం, వచ్చింది అంటే ఇది మనకు బాబా ఇచ్చింది" అన్న పరిణతిలో నిలువలేకపోతున్నాం. మరోవంక గురుచంద్రుడేమో మనకు మార్గదర్శనం చేయడానికే మనిషిలా పుట్టి, మనలాగానే అన్ని కష్టసుఖాలను అనుభవిస్తూ, అన్నింటినీ సమంగా ఆదరిస్తూ ఏది పొందినా, "ఇదిగో ఇది బాబా ఇచ్చింది–ఆయన ఇచ్చింది ఏదైనా నాకు సంతోషమే" అంటూ సమదర్శనం చేయిస్తూ, సత్యపథాన్ని చూపిస్తున్నారు. బ్రహ్మసూత్రభాష్యంలో ఆదిశంకరులు చెప్పినట్లు "అనుభవ అవసానత్వాత్ – అనుభూతితో పరిసమాప్తి నొందుతుంది గనుక" మన స్వభావంలో ఇంకిపోయేంత అనుభూతి కలగనంతవరకు, మన జీవన విధానం మారనంత వరకు ఏ మార్గమూ మనకు శ్రేయస్సును



చేకూర్చలేదు. శ్రీరామకృష్ణులంటారు, "కొందరు పాలను గురించి విని ఉంటారు, మరికొందరు పాలను చూసి ఉంటారు – కొందరు పాలను తాగుతారు, మరికొందరు పాలను తాగి జీర్ణించుకుంటారు. ఇందరిలో కడపటివారే పాలనుండి లాభం పొందుతారు. ఎందుకంటే త్రాగిన వారికి పోషణ, బలం, లభిస్తాయి" అని. **అదేవిధంగా సద్గురుపథం మనలో ఇంకిపోయేంత వరకు మనం ఆ మహోన్నత పథాన్ని సద్వినియోగం చేసుకోనట్లేనేమో! ఆలోచిద్దాం. ఎందుకంటే వారిలీలా వినోదాలు, బోధలు చదివి, విని–వాదించుకోవడానికి ఉపయోగపడే మనోభూషణాలో, మెదడుకు మేతనందించే అహం ఆహారాలో కాదు – కాకూడదు. అందుకేనేమో "విశ్వాసానికి, పూర్ణత్వానికి గురుతు మీ ప్రవర్తనే" అంటారు శ్రీవివేకానందస్వామి.**

***వాతాపి జీర్ణం–సద్గురుశక్తి సప్తవర్ణం :***

అమ్మ బిడ్డకు ఆహారం పెడుతూ "వాతాపి జీర్ణం" అంటూ పెడుతుంది. నిజానికి ఒక పౌరాణికగాథ అది. 'వాతాపి' అనే రాక్షసుడు–అలాంటి రాక్షసుడినే తన కడుపున జీర్ణం చేసుకున్నాడు అగస్త్యుడు. సరే! కథలోకి వెళ్లట్లేదు లెండి. కానీ తల్లిదీవెన ఏమంటే, ఎంతటి కఠినమైన దానినైనా జీర్ణించుకొమ్మని బిడ్డకు ఆశీర్వాదమది. అలాగే సద్గురుదీవెన ఏమంటే "జీవితంలో ఎదురయ్యే ప్రతీ సంఘటనలోనూ తన లీలాప్రబోధాన్ని దర్శించమని". ఆ లీలల వెనుక అంతరార్థాన్ని జీర్ణించుకొని – మన జీవితాన్ని పరిపూర్ణం చేసుకొని "తండ్రికి తగ్గ బిడ్డలవ్వమని". అలా గురుప్రబోధం మనలో ఇంకితే పుణ్యం కోసం కాక పరివర్తన కోసం పుణ్యతీర్థాలను దర్శిస్తాం. ఖాళీగా ఉంటేనో, కేవలం కోర్కెలు తీరడం కోసమో, పనిమానుకొనో సత్సంగానికి వెళ్ళము. పనులు ముందుగానే చేసుకొని సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ, తీరే కోర్కెల వెలుగులలో మనలో పరిణతిని బేరీజు వేసుకుంటూ సత్సంగాన్ని సాఫల్య సోపానంగా మలచుకుంటాము. అలాంటి పరిణతి వచ్చిననాడు – మన ప్రక్కవాడితో కలసి మనం కూడా పరనిందలో పాల్గొనడం మానేస్తాం. వీడు 'పరనింద'లో పాల్గొనడు అని అర్థమయిన మన సహచరుడు కూడా ఇంకొకరిని నిందించడు. మన బిడ్డను ఎవరైనా నిందిస్తే కోపం వస్తుంది కదా! అలానే మనల్ని, ఎవరైనా నిందిస్తే మన తండ్రి, తల్లి అన్నీ అయిన 'గురువు' గమనిస్తున్నాడన్న ఎరుక మనకొచ్చి, మనల్ని మౌనంగా ఆ పరిస్థితిని స్వీకరించి–సద్గురువును–మనలను నిందించిన వారిని క్షమించమని వేడుకునేట్లు చేస్తుంది. నేర్చుకోవాలనే దృక్పథం మనలో పుష్పించి జరిగే ప్రతి సంఘటన సద్గురులీలా ప్రబోధంగా దర్శనమిచ్చి మనలను 'సాక్షి'మాత్రంగా నిలిపి





రూపంలో యమపాశం ఇంటిలోపలికి రావడానికి ప్రయత్నం చేసింది. వెనుక గుమ్మం నుండి వెంటనే మా పిల్లలు ఒక గోనెసంచిలోకి దాన్ని పంపించి కత్తితో సంహరించారు. ఇలాగే 2004లో మొదటిసారి గుండె ఇబ్బంది వచ్చినపుడు, నేను ఆసుపత్రిలో మంచంమీద ఉండగా, గురువుగారు ఆ సమయంలో అక్కడే నా మంచం దగ్గర కూర్చుని ఉన్నట్లు, అపుడు యముడు ఒక్కసారి నన్ను తాకి వెళతానని గురువుగారిని మూడుసార్లు అడుగగా, ఆయన అనుమతి ఇవ్వనట్లు మా అబ్బాయి చెప్పాడు. ఇలా నాకు ప్రాణభిక్ష పెడుతూ రక్షించుకుంటూ వస్తున్నారు. సద్గురుసామ్రాట్ శ్రీసాయిబాబా దివ్యచరణాలకు అనేకానేక సాష్టాంగ నమస్కారములు చేసుకుంటూ, విశ్వపాలకుడు పూజ్యగురుదేవులు శ్రీసాయినాథుని శరత్‌బాబూజీ వారి దివ్య చరణారవిందములకు అనేకానేక సాష్టాంగ నమస్కారములు చేసుకుంటూ శరణు వేడుకుంటున్నాను. శ్రీసాయిబాబా నాకు ప్రసాదించిన గురుదేవులు శ్రీసాయినాథుని శరత్‌బాబూజీవారైతే, నాకు శ్రీసాయిబాబా అనే దైవాన్ని ప్రసాదించిన వరదాయి మన సద్గురువులు శ్రీసాయినాథుని శరత్‌బాబూజీ. మెరుపు వేగం కన్నా, మనసు వేగం ఎక్కువ. అంతకంటే వేగంగా కాపాడుతున్న గురుదేవా! శరణు శరణు! ***సద్గురు శ్రీసాయినాథార్పణమస్తు. శుభం భవతు!!***

***– భీమిలిరాజు, కందుకూరు***

## చేతికొచ్చిన మిర్చి- కాపాడెను తానేవచ్చి

బాబా–గురువుగారికి నమస్కరించి, బాబా–గురువుగారు మాకిచ్చిన ఒక అనుభవాన్ని మీతో పంచుకుంటున్నాను. నా పేరు ఉమ, మావారి పేరు రాజేందర్. మేము హైదరాబాద్‌లోని సత్సంగానికి వెళుతూ ఉంటాం. మార్చి 14వ తేది గురువారం నేను, మా పెదబాబు అరుణ్ సత్సంగానికి వెళ్ళి తొమ్మిది గంటలకు వెనక్కి వెళుతుండగా మావారు ఫోన్ చేసారు. వారు హైదరాబాద్‌కు 100 కి.మీ దూరంలో ఉన్న మా గ్రామం నుండి ఎండుమిర్చి తీసుకొని లారీలో ఒక ఇద్దరు రైతులతో కలిసి 80 క్వింటాళ్ళ మిర్చి తీసుకొని హైదరాబాద్‌కి వస్తున్నామని చెప్పారు. తరువాత వాళ్ళు ఒక 25 కి.మీ. ప్రయాణం చేసాక, మధ్యలో ఒక గ్రామం పొలిమేరలో ఒక కరెంట్‌వైరు తెగి వాళ్ళ మిర్చి లారీ మీద ఒక సంచిపైన పడి, మంట స్టార్ట్ అయింది. వాళ్ళు కూర్చున్న ముందు క్యాబిన్ నుంచి దిగి చూడగా, మిర్చి బ్యాగు నుండి మంటలు వస్తున్నాయి. వీళ్ళు ఆ చీకట్లో ఏమీ చేయలేని నిస్సహాయస్థితిలో ఉన్నారు. కానీ అక్కడ జరిగింది ఏమిటంటే, ఆ ఒక్క బ్యాగు మాత్రం కాలిపోయి, ఎట్లా మంట వచ్చిందో, అట్లాగే మంట చప్పున చల్లారిపోయింది. బాబా–గురుదేవులు మా పంటతోపాటు మాతో



ఫైట్ చేస్తుందన్నారు" అని చెప్పింది. వెంటనే నాకు తెలిసిన హోమియో మందుల దుకాణం యజమానికి ఫోన్ చేసి మందు గురించి అడిగాను. అసలు ఆ మందు ఉండదు, ఆ మందు కాంబినేషన్ సరికాదన్నారు. మళ్ళా మాకు తెలిసిన మందుల దుకాణం వాళ్లను కూడా అడిగితే అలానే చెప్పారు. చివరకు మాకు తెలిసిన డాక్టరుగారికి ఫోన్ చేసి అడిగితే, మందు ఉంది కాని, అది రెండు మందుల కలయిక అని చెప్పారు. కాని మందు ఖరారు చేయలేదు. మందు ఇక దొరకదేమో అనుకున్నాను. కాని చివరిసారిగా గురుబంధువు డా॥బి.ఎస్.రెడ్డిగారికి ఫోన్ చేసి చెప్పాను. తరువాత కందుకూరు వచ్చినపుడు నేరుగా మా ఇంటికి వచ్చి, మా అమ్మాయిని స్వప్నం గురించి మరొకసారి స్పష్టంగా అడిగి తెలుసుకున్నారు. గురువుగారు చెప్పారు కాబట్టి నేను అధ్యయనం చేసి, మందు చెబుతానన్నారు. తరువాత ఆ విషయము మరచిపోయాం. కాని ఆపరేషన్ జరిగే ముందురోజు రాత్రి కొంతమంది గురుబంధువులకు ఫోన్ చేసి, రేపు నాకు ఆపరేషన్, గురువుగారికి చెప్పండి, అని మా అబ్బాయికి చెప్పమని చెప్పాను. అలా ఆ రోజు వాడు డా॥బి.ఎస్.రెడ్డిగారికి ఫోన్ చేయడం జరిగింది. ఆయన "మీ నాన్నకు వెంటనే, గురువుగారు చెప్పిన మందు వేయాలి, మీరు విజయవాడలో ఉన్నారు కనుక డా॥ అనిల్ దగ్గరకు వెళ్ళి, నాకు ఫోన్ చేయించండి. నేను ఫోన్‌లో మందు చెపుతాను. ఇస్తారు" అని అన్నారు. మాకు డా॥ అనిల్ చిరునామా తెలియలేదు. మాతోపాటు ఉన్న ఒక గురుబంధువు హేమసుందర్ సహాయంతో డా॥ అనిల్ దగ్గరకు వెళ్ళడం జరిగింది. మందు ఇచ్చారు. డా॥బి.ఎస్.రెడ్డిగారు మూడు డోసులు వేయమన్నారు. రాత్రి 9గం॥, అర్థరాత్రి, మరలా ఉదయం 6 గం॥లకు మందు వేసుకున్నాను. చాలా ఉపశమనంగా అనిపించింది. ఆపరేషన్ అవసరమా అని అనిపించింది. ఉ॥8.30ని॥లకు ఆపరేషన్ గదిలోకి తీసుకువెళ్ళారు. ఆపరేషన్ గం.4.30ని॥ల పాటు చేసారు. మధ్యాహ్నం 12.40ని॥లకు ఆపరేషన్ చక్కగా జరిగిందని గురుబంధువు మురళీ చెప్పారు.

నేను ఆపరేషన్ చేయించుకోవడానికి బాబా-గురువుగారు ఉన్నారన్న భరోసా ఇచ్చింది శ్రీనివాసరావుగారు. ఆయన ఎప్పటికప్పుడు మురళీగారితో సంప్రదిస్తూ విషయాలు తెలుసుకున్నారు. కందుకూరులో గురుబంధువు మణిపాల్‌రెడ్డి నాకు నయమై, ఇంటికి తిరిగి రావాలని వారంరోజులు బాబా మందిరంలో పూజ చేయిస్తూ, ప్రార్థిస్తూ ఉన్నారు.

ఈ ఆపరేషన్ జరగడానికి ఒక వారం ముందు మా అమ్మాయికి ఒక స్వప్నం వచ్చింది. పాము





సద్గురు చరణకమలాలను చేర్చుతుంది. గురుదేవుల జీవితమే ఇందుకు సోదాహరణ. వారు నిజానికి బోధించింది ఎంతో తక్కువ. వారి ఆచరణాత్మక జీవన విధానం, వారికి బాబాపట్ల ఉన్న అనన్య శరణాగతి, వారికి నిత్యజీవితంలో ఎదురయిన సంఘటనల పట్ల వారి దృక్పథం, వాటిని స్వీకరించిన తీరు, ఎందరో సాయిభక్తులను కట్టిపడేసింది. ఎందరినో శ్రీసాయిభక్తులుగా తీర్చిదిద్దింది. వారి త్రికరణాలలోను జీర్ణమయిన శ్రీసాయిబోధ-అనుగ్రహతేజంగా మన అందరి జీవితాలకు అనంతశక్తినొసగి సప్తవర్ణ ఆనందశోభగా వెలుగుతోంది, వెలిగిస్తోంది.

**సంకల్పబలం - సద్గురు అనుగ్రహఫలం :**

'తద్విజ్ఞానేన పరిపశ్యంతి ధీరా ఆనందరూపం అమృతం యద్విభాతి"-ధీమంతులు ఆ ఆనందస్వరూపాన్ని అన్నివైపులా దర్శిస్తారు. వాని రూపం ఆనందామృతమయం. వాని వైభవం ఈ దృశ్య ప్రపంచం రూపంలో వ్యక్తమవుతుంది-అంటుంది ముండకోపనిషత్తు. ఇక్కడ ధీరుడంటే బుద్ధి-ధైర్యము రెండూ కలిగినవాడు అని అర్థం. మనమందరం ఆ సద్గురు సామ్రాట్టు బిడ్డలమన్న ఎరుకను కలిగి ఉండకపోవడంతో అన్నివైపులా కొలువుదీరిన ఆ ఆనందస్వరూపుని దర్శించలేక పోతున్నామేమో గమనించుకుందాం. వారి గురువుగారికిచ్చిన మాటను పాటించే క్రమంలో, ఆ ఆనందస్వరూపుని లోగిలిని ప్రసాదించే సత్సంగాన్ని నిర్వహించుకునే బాటలో-ప్రాణాలను సైతం లెక్కచేయని ధీరత్వం-నిర్హేతుక కృపాకటాక్షవీక్షణుడైన శ్రీసాయిసద్గురుని అర్థం చేసుకోవడంలో సహేతుకమైన అన్వేషణాపథంలో పయనించిన సుజ్ఞాన(బుద్ధి)త్వం. ఇవి మనకు ఆదర్శం కావాలి. మన శ్రేయస్సు కోసం విధినే శాసించగల సద్గురుచరణాలను చేరి కూడా మన జీవితాలను సార్థకం చేసుకోలేకపోతే ఎలా? "మీరు నా బిడ్డలు. మిమ్ము చివరకంటా గమ్యం చేరుస్తాను" అని ఎన్నోసార్లు నిదర్శనాపూర్వకంగా రుజువు చేసిన తర్వాత కూడా ఆ అనుభవాన్ని అంటిపెట్టుకోకపోతే ఎలా? తండ్రికి తగ్గ బిడ్డగా ఎదిగేంతవరకు శ్రద్ధ-సబూరీలతో జీవించకపోతే ఎలా? మన ఆచరణతో - ఆ చరణాలను చేరాలన్న తపన వ్యక్తం కాకపోతే ఎలా? అనుక్షణం మనతోనే ఉండి, మన జీవితాలను అనుగ్రహమయం చేస్తున్న ఆ దివ్యపురుషుని సన్నిధి చేరి కూడా పిడకలేరుకుంటే ఎలా? ప్రకృతి పరిణామానికి మనం తలవంచితే ఎన్నటికో కదా ఆ చరణాలను చేరేది. మానసాన్ని ఆ మహితాత్ముని ఆలోచనకు అంకితం చేసుకుందాం. మన జీవితాలను నడిపేందుకు ఆ రారాజును సారధిగా చేసుకుందాం. ఆ మహితాత్ముని లీలను, బోధను ఆకళింపు చేసుకుందాం - ఆసాంతం జీర్ణం



చేసుకుందాం. శ్రద్ధ-సబూరీల వెలుగులలో ఎట్టి పరిస్థితులలోనూ ఆ చరణాలను విడువమని సంకల్పం చేసుకుందాం. జన్మజన్మలకు తోడు ఉండి మనలను గమ్యం చేర్చమని ఆ సద్గురుచంద్రుని వేడుకుందాం. మన సంకల్పబలానికి సద్గురు అనుగ్రహఫలం తోడవుతుంది – ఆ మహితాత్ముని కనుచూపు మనకు నీడవుతుంది. మనందరి జీవితాలు ఆ అనుగ్రహ చక్రవర్తి ప్రేమసంద్రంలో పరిపూర్ణమవుతాయి. శుభం భవతు – సద్గురుచరణప్రాప్తిరస్తు.

**– గురుకృప**

## భక్తితో సమర్పించు చాలు... ముక్తిని అనుగ్రహిస్తాను.

అనన్యచింతనతో నాకు సమర్పించబడినది అది ఒక ఆకు కావచ్చును, పండు కావచ్చును. అది ఏమయినప్పటికినీ ఏమాత్రమైనప్పటికినీ నేను దానిని తృప్తిగా స్వీకరిస్తాను.

నిజమునకు నా కొరకు నీవు ప్రత్యేకించి, చేయవలసిన పనిలేదు. చేయుచున్నదెల్ల నా కొరకని చేయి. నీవు తినుచున్నప్పడది నా కొరకని స్మరించు. నీవు హోమము చేసినపుడు అది నా కొరకని తలంచు, నీవు దానము చేసినపుడు అది నాకే చెందుతున్నదని దర్శించు! నీవు చేయుచున్న తపస్సు అది నా కొరకే సమర్పించు! నీవు ఏది చేసినప్పటికీ అది నా కొరకేనని, నాకే చెందుతున్నదని గ్రహించు!

ఈ విధంగా చేయడం వలన నీకు పుణ్యపాపములు అంటవు. కర్మఫలితములు సోకవు. ఫలాపేక్ష అన్నది కరిగిపోయి నాకు సమర్పించుట యొక్కటే నీ లక్ష్యమైనదిగాన, నీవు నన్నే పొందెదవు.

ఎంత చేశాము అనికాదు, ఏమి చేశామన్నది కాదు, ఎలా చేసాము, ఎలాంటి దృష్టితో చేసాము అన్నది దేవదేవునికి కావాలి. పూజలో పత్రి పేరిట ఆకులను సమర్పించేవారున్నారు. అలంకరణకై పూవులను సమర్పించేవారున్నారు. నైవేద్యముగా ఫలములను సమర్పించేవారున్నారు. అభిషేకాదుల రూపమున, తీర్థాదుల రూపమున నీటిని సమర్పించేవారున్నారు. అది పత్రముగాని, పుష్పముగాని, ఫలముగాని, జలముగాని భక్తితో అనగా అనన్యచింతనతో సమర్పించిన చాలు. దేవదేవుడు ఆ సమర్పణను నిండుప్రేమతో అందుకొని, పరితృప్తిని చెందగలడు. మనకు పరిపూర్ణతను అనుగ్రహించగలడు. (మీరు సమర్పించే పదార్థాన్ని గాక, దాని వెనుకనున్న ప్రేమను స్వీకరిస్తాను అంటారు శ్రీబాబూజీ).





“అంతా గందరగోళంగా ఉంది. ఆపరేషన్ క్లిష్టమయ్యేలా ఉంది–కాని తప్పనిసరి” అని చెప్పారు. ఇక ఆ రిపోర్ట్సు తీసుకొని షిరిడీ వెళ్ళిపోయాను. గురువుగారికి, బాబాకు చెప్పుకున్నాను. గురుస్థాన్‌లో బాబా చిత్రపటం ముందు నిలబడి, ఆసుపత్రి వాళ్ళు ఇచ్చిన రిపోర్ట్సు ఒక్కొక్క కాగితం తిరగేసి, “ఆపరేషన్ క్లిష్టం అంటున్నారు బాబా! మీరు, గురువుగారు నాకు రక్ష, దిక్కు” అని ప్రార్థించుకున్నాను.

అప్పుడే ఒక అద్భుతం జరిగింది. బాబావారి చిత్రపటంలో నుంచి **“ఒక భంగిమ కనపడింది”**. అది ఏమిటంటే **“నీకు ఏమీ కాదు”** అన్నట్లు చూపించారు. అప్పటివరకు ఉన్న నా ఆదుర్దా ధైర్యంగా మారింది. ఆ సద్గురుసామ్రాట్‌కి సాష్టాంగ నమస్కారం చేసుకున్నాను. తరువాత గురుదేవుల సన్నిధానానికి వెళ్ళి గురూజీ సమాధికి ఈ రిపోర్టులు తాకించి, అక్కడ కొంతసేపు ఉంచి వారికి చెప్పుకొని, కందుకూరు వచ్చాను. ఇంట్లో వాళ్ళు సెకెండ్ ఒపీనియన్ తీసుకోకుండా ఎలా అని అన్నారు. హైదరాబాద్‌లో స్టార్ హాస్పిటల్‌లో తెలిసిన డాక్టర్ ఉన్నారని మా అబ్బాయి అన్నాడు. ఇద్దరం కలసి స్టార్ హాస్పిటల్‌కి వెళ్ళి, డాక్టర్‌గారితో మాట్లాడగా, ఆయన మీకు ఎక్కడ దగ్గర అని అడిగి ఆయనే వైజాగ్ వస్తానన్నారు. వెంటనే వైజాగ్ వెళ్ళగా, ఆయన చెప్పిన డాక్టరుగారు మరలా అన్ని పరీక్షలు చేయించి, సర్జరీ క్రిటికల్–తప్పనిసరిగా చేయాలి, రిస్క్ ఎక్కువగా ఉంది అని చెప్పారు. సరే అని ఇద్దరం కందుకూరు వచ్చేసాము. ఇలా కొన్ని రోజులు గడిచాయి. ఒకరోజు రాత్రి శరీరంలో చాలా ఇబ్బందిగా, ప్రమాదంగా అనిపించింది. బాబా, గురువుగారి దగ్గర కూర్చొని, మరలా లేచి, అటూఇటూ తిరుగుతున్నాను. ఏమైంది అని నా భార్య అడిగింది. ఏమీ లేదని చెప్పినా ఆమెకు సందేహం వచ్చి, నిద్రపోకుండా అలా చూస్తూ కూర్చుంది. మనకు బాబా, గురువుగారు ఉన్నారు, భయపడవద్దు అని నేను అన్నాను. కాని, లోపల ఇబ్బందిగానే ఉంది. అలా రాత్రి 12 గం॥ అయింది. తరువాత నిద్రపట్టింది.

తెల్లవారాక మా అమ్మాయి ఉజ్వల మేడమీద నుండి దిగివచ్చి, “నాకు గురువుగారు స్వప్న దర్శనం ఇచ్చారు. ఆయన స్వరం వినబడింది. మందుపేరు చెప్పారు. నిద్ర లేవడానికి బద్ధకించి ఎవరు గుర్తుపెట్టుకుంటారులే అనుకొని కనీసం పెన్సిల్‌తో అయినా కాగితంపై వ్రాద్దామనుకున్నాను. మెలకువగానే పడుకున్నాను. తెల్లవారి గురువుగారి చిత్రపటం కనబడింది. మళ్ళా మందుపేరు చెప్పారు. ఇది ఎలా గుర్తుపెట్టుకోవాలి అని అడగగానే, ఏముంది “కార్బోఫైట్”–కార్డియాక్ ప్రాబ్లెమ్‌తో



# విశ్వసించిన వారికి విశ్వమంత

*(గత సంచిక తరువాయి)* గురుదేవుల సమాధి తరువాత నా పరిస్థితి ఏంటి అని భయపడ్డాను. కొంతకాలం తరువాత నేను శిరిడి వెళ్ళడం జరిగింది. ఒకరోజు రాత్రి గురువుగారి సన్నిధానం దగ్గర కూర్చొని ఉన్నాను. ఒక విదేశీ గురుబంధువు సన్నిధానం చుట్టూ ప్రదక్షిణం చేస్తున్నారు. అలా నాకు తెలియకుండానే ఒక ట్రాన్స్‌లోనికి వెళ్ళిపోతున్నట్లు అనిపించింది. కొద్దిసెకన్లలో నా గుండెలో ఒక పెద్ద బ్లాస్టింగ్‌లా బరస్ట్ అయింది. “నాకు గుండె సమస్య ఉన్నది కదా! నేను బ్రతుకుతానా”? అని అనిపించింది. వెంటనే మామూలుగానే ఉంది. గురూజీ సమాధి నాకు సమాధానమిచ్చింది. నా గురుదేవుల సమాధికి సాష్టాంగ నమస్కారం చేసుకొని, రౌండ్‌హాట్‌లో కూడా సాష్టాంగ నమస్కారం చేసుకున్నాను. తరువాత శిరిడీ నుండి బయలుదేరి హైదరాబాద్‌లో ఉన్న మా పెద్దమ్మాయి ఇంటికి వచ్చాక-విశాఖపట్నంలో ఉన్న సన్నిహిత గురుబంధువు శ్రీనివాసరావుగారికి ఫోన్ చేసి, గురువుగారి సన్నిధానం దగ్గర జరిగిన అనుభవం గురించి చెప్పాను. “గుండె సమస్య గురించి భయం ఎందుకు? గురువుగారు చూసుకుంటున్నారు కదా”! అని ఆయన అన్నారు.

ఒకనాడు అందరు గురుబంధువులతోపాటు, మా కుటుంబం కూడా శ్రీగురుదేవులను దర్శించుకున్నాం. అప్పుడు మేము చాలా ఇబ్బందుల్లో ఉన్నాం. నా భార్య గురుదేవులతో అదేవిషయం చెప్పగా, **“ఇప్పుడు ఉన్నదానికంటే ఎక్కువ కావాలనుకుంటున్నావా ఏం?”** అని అన్నారు. అప్పుడు నేను గురువుగారికి క్షమాపణ చెప్పుకోగా, ఆయన, **“నీకు ఎప్పుడు, ఏది కావాలో నాకు తెలుసు”** అని అన్నారు. చక్కటి చిరునవ్వుతో తెల్లటిపూలను గురువుగారు నా భార్య ఒడిలో వేసారు. ఆయన నోటి నుండి వచ్చిన అభయంతో మా మనస్సులు కృతజ్ఞతతో నిండిపోయాయి. ఎప్పటినుండో నాకు ముక్కు సమస్య ఉంది. ముక్కులో కండ పెరిగి సరిగ్గా గాలి ఆడదు. దాని గురించి డాక్టర్లకి చూపించగా, గుండె ఆపరేషన్ తరువాతనే, ముక్కుకు వైద్యం చేస్తామని చెప్పారు. ఇదే విషయం సన్నిహిత గురుబంధువులతో చెప్పగా వారు వెంటనే గుండె ఆపరేషన్ చేయించుకోమన్నారు. విజయవాడ ఆయుష్ ఆసుపత్రిలో ఆపరేషన్ ఖరారు అయింది. అప్పటికీ నాకు ఆపరేషన్ ఇష్టంలేదు. గురువుగారిని ప్రార్థించగా, **“పంప్ రిపేరుకు వచ్చింది కదయ్యా”** అని వారు స్వప్నంలో చెప్పారు. ఆసుపత్రికి వెళ్ళాను. కొన్ని పరీక్షలు చేసి, యాంజియోగ్రామ్ చేసారు. ఆ రిపోర్టు చూసి గురుబంధువు మురళీగారు,

**సద్గురువు - బాగా తెలిసినట్టు ఉండే క్రొత్త వ్యక్తి.**





నిజానికి ఈ పూజలన్నీ దేవదేవునికి అవసరమా! లేదు. ఇది మానవునికి అవసరము. దినచర్యను దేవునికి అర్చనగా నిర్వహించడమన్నది మానవ జీవితానికి పరమార్థంగా చెప్పుకొన్నాం. **ఆ దినచర్యను దేవుని అర్చనగా రూపొందించుకునేందుకు కావలసిన శిక్షణను శ్రద్ధగా పొందేటందుకు నిత్యజీవితంలో దేవతార్చన అన్నది పెద్దలచేత రూపొందించబడింది. కనుక దేవతార్చన మన దినచర్యను దేవునికి అర్చనగా రూపొందించుకోవడంలో తోడ్పడుతుందని, అందుకే అది ఉన్నదని మనకు తెలియాలి! దినచర్యమీద ప్రభావం చూపలేని దేవతార్చన, దినచర్యను మలచలేని దేవతార్చన, దినచర్యను దేవుని పూజగా రూపొందించలేని దేవతార్చన అది కేవలం వృథా. దేవదేవుడు దానిని మెచ్చడు. దేవదేవుడు దానికి అంగీకరించడు.**

అందుకనే అతడంటున్నాడు “నీవు చేస్తున్నదల్లా నా కొరకని చేయి. అగ్నిని రగిలించినపుడల్లా అది నా కొరకేయని రగిలించు! ఆ అగ్నిలో వ్రేల్చినదెల్లా నా కొరకేయని స్మరించు! ఎవరికయినా ఏదయినా ఇచ్చినపుడు ఆ ఇచ్చేది నాకేనని దర్శించు. ఇలా నీ దినచర్యను నా మయము చేయి! అప్పుడు దినచర్యయే నాకు నీవొనరించు పూజ కాగలదు. నిజమగు పూజ ఇదే. **ఈ పూజ కొరకే నిత్యజీవితంలో మీరనుష్ఠించే అనుష్ఠానాలు, అర్చనలు, ఉపాసనలు జప తపాదులు మొదలయినవన్నీ”! ఇది దేవదేవుని ఉపదేశం.**

దినచర్య ఇలా దేవుని పూజగా సాగినప్పుడు, దేవదేవుని నిర్దేశం ప్రకారం సన్నివేశాలు నిర్వహింపబడుతున్నప్పుడు ఇక పుణ్యాపాపముల ప్రసక్తి ఉండదు. ఎందువల్లననగా కార్యాచరణకు కావలసిన నిర్దేశము అతడి నుండి అందుతున్నది. కర్మాచరణకు సంబంధించిన ఫలితము అతనికే సమర్పించబడుతున్నది. మొత్తము కర్మాచరణకు అతడి స్మరణలో, అతడి కొరకని, అతడి ప్రకారము జరుగుతున్నది! మరి అటువంటప్పుడు ఇక పుణ్యాపాపముల ప్రసక్తి ఎక్కడ?

అలాగుననే కర్మబంధమునకు కూడా ఇక చోటులేదు. కర్మఫలితమును మనము ఆపేక్షించినప్పుడు కదా కర్మబంధమునకు అవకాశమేర్పడేది! కర్మఫలాన్ని మనం దేవదేవునకు సమర్పిస్తున్నవేళ, ఫలితముల ప్రసక్తి అతడికే వదిలివేస్తున్న వేళ ఇక కర్మబంధమునకు చోటెక్కడ?

దినచర్యను దేవునిపూజగా నిర్వహించడం వలన పుణ్యాపాపములను పొందుట అనునది ఇక లేదు. కర్మబంధమును పొందుట అన్నది ఇక జరుగదు. మరి ఇక మనం పొందునది ఎవరిని? ఇక

**సద్గురువు మనల్ని చూడటానికి వెయ్యి విధాలున్నాయి.**



మనము పొందునది దేవదేవుని మాత్రమే.

సన్న్యాసము అనగా ఇది! సన్న్యసించవలసినది కర్మలను కాదు, కర్మఫలితాలను! తెలియక కర్మలను సన్న్యసించే ప్రయత్నాన్ని చేసేవారున్నారు. అది పద్ధతి కాదు. సాధ్యమూ కాదు.

సన్న్యాసము అంటే ఏమిటి? సత్+న్యాసము. 'సత్' అంటే ఉన్నది. 'న్యాసము' అంటే ఉంచబడినది. ఉన్న దానియందు ఉంచబడినది అని అర్థము. ఈ సృష్టికి మూలము ఏమై ఉన్నదో దానియందు ఉంచడము. అనగా దానికి సమర్పించడము సన్న్యాసము. ఈ సృష్టికి మూలము దేవదేవుడు కనుక అతని ఎడల సమర్పణ బుద్ధి కలిగియుండుట సన్న్యాసము. కర్మాచరణలో నిమగ్నులమై ఫలితములు మొత్తము దేవదేవుని ఇచ్ఛకు వదలగల్గినపుడు అది ఫలసన్న్యాసము. ఇదియే నిజమైన సన్న్యాసము. ఆ సన్న్యాస స్థితిలో జరిగేటువంటి కర్తవ్య నిర్వహణ నుండి మనకు లభించేదే దివ్యమయిన యోగానుభూతి! **యోగమనగా కలయిక, యోగస్థితి అనగా దేవదేవుని తోడే తాదాత్మ్యస్థితి.**

అట్టి దివ్యస్థితిలో జీవితము సాగుతుండగా దేవుని పూజలో పత్రము, పుష్పము, ఫలము, తోయము సమర్పించినపుడే కాదు, దినచర్య నిర్వహణలో ఎవరికి ఎప్పుడు పత్ర పుష్ప ఫల తోయాలను సమర్పించడమన్నది జరుగుతూ ఉన్నప్పటికీ అదే అనుభూతి, ఒకే అనుభూతి అందిరాగలదు. అది ఏమిటనగా **"అందించబడుతున్నది ఆ దేవదేవునికేనని, అందుకొంటున్నదీ అతడేనని"!**

ఈ స్థితి మనకు అందివస్తున్న కొద్దీ దేవదేవుడు పత్ర, పుష్ప, ఫల, తోయాల స్వరూపానికి ఒక పరిపూర్ణతనందిస్తాడు. ఒక పరమార్థాన్ని అనుగ్రహిస్తాడు. **ఆ దివ్యస్థితిలో ఈ మన శరీరమే పత్రము. ఈ మన సద్గుణములే పుష్పములు. మన కర్మఫలమే ఫలము. మన జీవనగమనమే తోయము.**

చూశారా! దేవదేవుని అభయమెంతటిదో, **"పత్రపుష్ప ఫలతోయాలను భక్తితో సమర్పిస్తే చాలు. నేను తృప్తిగా అందుకొంటాను. దినచర్యను నాకు సమర్పణగా నడిపితే చాలు. నేను నిన్నందుకుంటాను,** శుభాశుభాలకు, పుణ్యపాపాలకు, కర్మ ఫలాలకు అతీతమయిన స్థితిలో నిన్ను నాలో నిలుపుకుంటాను. ఆ నిలుపుకొన్నవేళ నీ శరీరమే ఇక పత్రము. నీ సద్గుణాలే ఇక పుష్పాలు. నీ కర్మఫలమే నాకు ఫలము. నీ జీవనప్రవాహమే నాకు తోయము అవుతున్నాయి, అవుతూ అందుతున్నాయి. అందుతూ చెందుతున్నాయి. చెందుతూ పరవశిస్తున్నాయి. పరవశిస్తూ పరమప్రేమగా పర్యవసిస్తున్నాయి" అంటున్నాడు దేవదేవుడు.

**– పార్థసారథి ప్రవచనాలు**

**గురువు చెప్పిన మాటను పాటించనివారు ఆయన సన్నిధిలో లేనట్లే.**





మనపై వర్షించడానికి ఆ ప్రేమమూర్తి తరలిరావడమే కదా!

గురువు ధర్మస్వరూపుడు మరియు దయామృత స్వరూపుడు. ఎన్ని జన్మలెత్తితే బిడ్డ పరిపూర్ణుడవుతాడు–అన్న మీమాంసలో వారి కరుణ ఘనీభవించి చేయిపట్టుకు నడిపించి – సకలశాస్త్ర, సకలధర్మ, సకల సత్యములను చిన్న పంచదారబిళ్లగా చేసి పసివాళ్ళమైన మనకు ప్రేమగా ఇస్తారు. మా గురుదేవులు శరశ్చంద్రుల కృపావిశేషమే ఈనాటి మహాత్ముల చరితామృత మననం. ఆధ్యాత్మిక జగత్తులో ఎన్నో మార్గాలు, ఎందరో మహాత్ములు, ఎన్నో విశేషాలు – కానీ ఏ జీవి పరిణతి వారిదే. ఆలోచనకే అందని రీతిలో అందే ప్రతీ అక్షరము ఆ కృపాధరుని కరుణా విశేషమే. వాగ్గేయకారుల చరిత్రల నుండి ఉపనిషద్వాక్యాల వరకు ఏ తావు చూసినా మా గురుచంద్రుల సద్దర్శనమే. "కర్తుం, అకర్తుం, అన్యధాకర్తుం శక్యతే–ఒక యుగంలో సమాజాన్ని కాపాడిన స్మృతి మరొక కాలంలో దానిని ఉక్కిరిబిక్కిరి చేయవచ్చు" అంటారు బ్రహ్మసూత్ర భాష్యంలో ఆదిశంకరులు. మా గురుదేవులు మమ్ము తీర్చిదిద్దుతున్న తీరు ఇదే! కాలగమనంలో ఛాందసంగా మారిన క్రతువుల కడగండ్లలో – అర్థంలేని మూఢవిశ్వాసాల జాడ్యంలో కొట్టుకుపోతున్న మాకు చుక్కానిగా నిలచి, మహాత్ముల మార్గమే మమ్ము కృతార్థులను చేయగలదని ఆచరించి చూపారు. మా అడుగులో అడుగై, తోడు నిలచి మమ్ము శ్రీసాయి దరిచేర్చారు. వారు ఏదీ బోధించక – నేర్చుకునేటట్లు చేసారు (చేస్తున్నారు). వారు హోమియో వైద్యులే కాక మా అందరి జీవితాలకు 'ఆనంద'మనే ఔషధాన్ని – ఎవ్వరి దేహగుణాలను బట్టి వారికి అనుగుణంగా అందిస్తున్న ఆదివైద్యులు. ప్రాంతం, దేహం, కాలం ఇలా భిన్నస్థితులలో భిన్నమైన ఔషధమే ఫలితమివ్వగలదు కదా! జీవిత గమనంలో మేము ఆర్జించుకునే అసూయా, ద్వేషాల నుండి అన్నిరకాల వ్యాధులకు వారి చూపులు, వారి మాటలు, వారి ఆలోచనలు, వారి స్మరణలే మాకు భవరోగాలను హరించే దివ్యఔషధాలు. వారి అనుగ్రహభాషణాలే నిజమైన అమృతభాండాలు. వారు ఆచరించిన కార్యాలే మాకు నిజమైన దీపస్తంభాలు. వారు నడిచి చూపిన సాయిపదాలే మమ్ము శ్రీగురుచరణాలను చేర్చే కైవల్యపథాలు. సమర్థ సద్గురు శరత్ గురుదేవా! శరణు! శరణు! శరణు.

**– గురుకృప**

**సాయి సమగ్రదర్శిని : www.saibaba.com సద్గురు తత్త్వ దర్శిని : www.gurukrupa.info**
**గురుబంధువులు తమ అనుభవాలను పంపవలసిన mail ID : gurukrupa@saimail.com**

**ఈ నిత్యనూతనసత్యం మీ జీవితం మొత్తానికి మీ ఆధ్యాత్మిక అనుభవానికి విస్తరించాలి.**



శ్రీవిద్యాహోమములు జరిగాయి. వేలాదిమంది ప్రజలు చంద్రమౌళీశ్వరుని, చంద్రశేఖరులను దర్శించి తరించారు. నవరాత్రి అనంతరం ప్రతిరోజూ సాయంత్రం పూజానంతరం స్వామివారి అనుగ్రహభాషణలు జరిగేవి.

“ఉత్పన్నే ద్రావిడభక్తి” అన్నారుగా పెద్దలు. ఆ ఆర్యోక్తి ననుసరించి స్వామివారి అనుగ్రహభాషణాల భక్త్యామృతాన్ని తనివితీరా గ్రోలారు మదరాసువాసులు. వేలమంది భక్తుల మధ్య ఉన్నా-స్వామివారు భాష్యసింహాసనాన్ని అలంకరించగానే ఆ ప్రాంగణమంతా నిశ్శబ్దం తాండవించేది. ఆ నిశ్శబ్ధసాగరంలో స్వామివారి కరుణాస్వరూపాన్ని కన్నుల నిండా నింపుకుంటూ కాలగతి మరచి వర్ణింపశక్యంకాని అనుభూతికి లోనయ్యేవారు మదరాసువాసులు. అందులో విద్యాధికులు, హైకోర్టు జడ్జీలు, రాజకీయ ప్రముఖులు, అధికారులు, గృహిణులు, విద్యార్థులు, ఇలా అన్ని వర్గాలవారు ఉండేవారు. స్వామి మౌనం విడిచి మెల్లగా మాట్లాడటం మొదలుపెట్టగానే ఒక తెలియని జ్ఞానతేజోమండలం దర్శించగలిగే వారు సాధకులు. స్వామివారి ప్రసంగం ఏ అంశంపై కొనసాగుతుందో ఎవరికీ తెలియదు. అది ముందుగా నిర్ధారించినది కాదు. కానీ ఆ ప్రసంగాలు యావత్ ప్రపంచాన్ని ధర్మమార్గంవైపు నడిపించే క్రమంలో మార్గదర్శకాలయినాయి. వాటిలో ఒక అంశమని ఎలా చెప్పగలం? సాంఘిక, ధార్మిక జీవనం, కట్టుబాట్లు, అద్వైతం, భక్తి, మహాత్ముల మార్గాలు, వేదాలు, ఇతిహాసాలు, స్థలపురాణాలు, హైందవధర్మం, ఇలా ఎన్నో అంశాలపై **వారి అనుగ్రహభాషణాల అమృతం – తమస్సులు కమ్ముకున్న భరతజాతికి నవ ఉషస్సులై ఒక కొత్త శక్తిని ప్రసాదించాయి. అట్టడుగు స్థాయి అవిద్యలో మునిగిపోయిన ఆశ్రితునికి కూడా అర్థమయ్యే రీతిలో సాగేవి వారి భాషణాలు. అంతలోనే విద్యాధికులు కూడా ఆశ్చర్యానికి లోనయ్యేటట్లు చేసేవి వారి విశ్లేషణలు. ఒక్కముక్కలో చెప్పాలంటే, “నడయాడిన దైవం – మనకోసం మాటలాడిన వైనం” అని చెప్పొచ్చు.** సాంకేతిక పరిజ్ఞానం అంతగా అభివృద్ధి చెందని ఆ రోజుల్లోనే ‘ది హిందూ’, ‘స్వదేశమిత్రన్’ వంటి పత్రికలు స్వామివారి భాషణాలను తర్వాత రోజు పత్రికల్లో పతాకశీర్షికలుగా ప్రచురించేవి. ప్రపంచం నాలుగు చెరగులా ఎందరో ప్రఖ్యాత రచయితల తర్జుమాలో ఆ ప్రసంగాలు ప్రచురించబడేవి. సకల చరాచర ప్రకృతిలో(తో) లీనమయిన మహాత్ములకు ‘వాక్కు’ నిజానికి ఎంతో ప్రతిబంధకం కాదా! ఒక్కసారి ఆలోచిస్తే వినే పాటలోనో, చేసే పనిలోనో పూర్తిగా నిండి నిమగ్నమయిన మనల్ని చిన్న అలికిడి కూడా ఇబ్బంది పెట్టేట్లయితే, జగత్తుతో ‘ఏకత్వ’ స్థితిలో ఉన్న గురువు మనతో మాట్లాడి – మనకు మార్గం చూపడం అనంతమైన కరుణను



# దర్శనం



**భక్తుడు** : గురువుగారూ! నేను దర్శనం గురించి కొన్ని ప్రశ్నలు అడగాలనుకొంటున్నాను. నా అవగాహన ప్రకారం, దర్శనం అంటే సద్గురువునుగానీ లేదా భగవంతుని రూపాన్నిగానీ ‘చూడటం’. అసలు ఈ ‘చూడటం’ అంటే ఏమిటి? మనం పొందే ఫలితం ఆ చూసే విధానంలో ఉందా? లేక ఆ సద్గురువు మనల్ని చూడటంలో ఉందా? ఆ సద్గురు రూపాన్ని ఎన్నడూ మరచిపోకుండా మన మనస్సులో పదిలపరుచుకోవడానికి ప్రయత్నించాలా? లేక ఆ సద్గురు సాన్నిధ్యంలో ఉన్నప్పుడు మనం పొందే అంతర్గతమైన అనుభూతి మీద మనస్సు లగ్నం చేయాలా? దర్శనసమయంలో మరింత ఫలితం పొందడానికి మార్గమేమిటి?.... ఇలాంటివి నాకెన్నో ప్రశ్నలున్నాయి.

**గురువుగారు :** ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానంగా మీకు బాగా అర్థమవడానికి నేను ఒక ఉదాహరణ ఇస్తాను. మీరు సినిమా చూస్తున్నారు, మీరు కేవలం తెరమీద కదలాడే బొమ్మలను మాత్రమే చూడటంలేదు, “నేను సినిమా చూస్తున్నాను” అంటారు. కానీ నిజంగా అక్కడ జరిగేది ఏమిటంటే – మీకు, ఆ సినిమాకు మధ్య ఒక రకమైన ఇంటరాక్షన్ జరుగుతూ ఉంటుంది. మీరు తెరమీద పాత్రలలో లీనమై నవ్వుతారు, ఏడుస్తారు, నిరాశపడతారు, కోప్పడతారు లేదా మీకు విసుగు పుట్టవచ్చు కూడా! “నేను సినిమా చూస్తున్నాను” అని మీరు అనవచ్చు, కానీ మీరు నిజానికి కేవలం చూడటమే కాదు, దానిని అనుభూతి చెందుతున్నారు. మీరు సినిమాను చూస్తున్నట్టే బాబాను కూడా చూస్తారు – అదే దర్శనం అంటే. అంతే! మీరు కేవలం చూడటం మాత్రమే కాదు, మరేదో అనుభవాన్ని పొందుతున్నారు.

**భక్తుడు** : గురువుగారూ! మిమ్ములను దర్శించుకునే సమయంలో మేము మరింత అనుగ్రహాన్ని ఎలా పొందాలి?

**గురువుగారు :** మీరు మరింత పొందడమెలాగో నాకు తెలియదు కానీ నేను వచ్చేది మాత్రం మీ దర్శనానికే! నేను సత్సంగహాలుకు దర్శనం ఇవ్వడానికి రావడం లేదు, దర్శనం చేసుకోవడానికి వస్తున్నాను. అవును, నా అనుభవం అది. అది నాకెంతో సంతోషాన్నిస్తుంది.

ఒకరికి దర్శనమిచ్చేందుకు నేనెంతటివాణ్ణి? మహిమాన్వితమైన శ్రీసాయినాథుని సన్నిధే మనల్నందరినీ భక్తిప్రేమలతో ఆయన దర్శనానికి ఆకర్షిస్తుంది. **మనందరికీ సర్వదా బాబానే**



**దర్శనీయుడు.** అంతమంది సాయిభక్తుల ముందు కూర్చున్నప్పుడల్లా నాకు "సహస్ర శీర్షా పురుషః సహస్రాక్ష సహస్రపాత్" అన్న వేదసూక్తం స్ఫురణకు వస్తుంది. సహస్ర శిరస్సులతో, సహస్రనేత్రాలతో శ్రీసాయి తమ విరాట్ స్వరూపంతో దర్శనమిచ్చి, ప్రసన్నదృష్టితో చూస్తున్నారనిపిస్తుంది. ఆ విరాట్ స్వరూపాన్ని దర్శనం చేసుకోవటమే నేను చేసేది!

**భక్తుడు :** సద్గురువు యొక్క దృష్టి గురించి, ఆ దృష్టి యొక్క విశిష్టత గురించి ఎందుకంత గొప్పగా చెప్పారు?

**గురువుగారు :** ఎందుకంటే అది ప్రేమను తెలియజేస్తుంది కాబట్టి. మీకు గురువు పట్ల ఉండేది ప్రేమ. గురువు ద్వారా వ్యక్తమయ్యేదీ ప్రేమే! ఆయన చూపు మిమ్మల్ని ప్రేమతో ముంచెత్తుతుంది. ఆ చూపులో ఉండేది ఆ ప్రేమే. ఆ చూపుకు విలువనిచ్చేదీ ఆ ప్రేమే, మన కరెన్సీ నోటు మీద గవర్నర్ సంతకంలాంటిది ఆ ప్రేమ. (గురువుగారు నవ్వుతూ...) నిజానికి అది చూపు మాత్రమే కాదు, మరేదో కూడా జరుగుతూ ఉంటుంది; ఒక రకమైన ఇంటరాక్షన్ (పరస్పర స్పందన) జరుగుతూ ఉంటుంది.

మనం 'సినిమా చూడటాన్ని' ఆ ఇంటరాక్షన్‌కు ఒక మంచి ఉదాహరణగా చెప్పవచ్చు. నా ఉద్దేశ్యం సినిమాలోని పాత్రలు మీతో వచ్చి మాట్లాడతాయని కాదు, కానీ అక్కడ ఏదో ఇంటరాక్షన్ జరుగుతూ ఉంటుంది. మీరు ఒక పాత్రతో తాదాత్మ్యం చెందుతారు. కేవలం సినిమా చూస్తున్నప్పుడే ఇటువంటి ఇంటరాక్షన్ జరుగుతున్నప్పుడు, వాస్తవంగా మీకు సమాధానమిస్తున్న బాబాతో మాత్రం అది ఎందుకు జరగదు? ఆ నిజాన్ని చూడలేకపోతే, సినిమా చూస్తున్నట్లయినా అనుభూతి చెందండి.

**చూడటం** (seeing), **ఉండటం** (being), **అనుభూతి చెందటం** (experiencing) **ఇవన్నీ కలిస్తేనే దర్శనం. అది కేవలం చూడటం మాత్రమే కాదు, ఎప్పుడైతే ఆ చూడటం జరుగుతుందో అప్పుడు అలా 'కావడం'** (becoming) **జరుగుతుంది.**

**భక్తుడు :** సద్గురువు మనల్ని చూడటం కూడా ఇందులో ఒక భాగమే కదా? కొన్ని గ్రంథాలలో మనం సద్గురువును చూడటం మాత్రమే కాకుండా, సద్గురువూ మనల్ని చూసినపుడే దర్శనం సంపూర్ణమవుతుందని చెప్పబడి ఉంది.

**గురువుగారు :** అవును, ఆయన మనల్ని చూస్తూనే ఉన్నారు. అది సంపూర్ణం కాకుండా ఎలా





అక్కడున్న అందరికీ అశనిపాతమయింది ఆ వార్త. ఆ పరమాత్ముని ప్రశ్నకు పండితుల మౌనమే సమాధానమయ్యింది.

పూర్వాశ్రమంలో తల్లిగారైన మహాలక్ష్మమ్మగారు (14 జూన్ 1932వ సం॥) పరమపదించారు. భక్తసమూహాల శంకరనామాల మధ్య స్వామివారు అక్కడికి రెండుమైళ్ళ దూరంలో ఉన్న జలతీర్థానికి వెళ్లి స్నానమాచరించారు. భక్తులందరూ కూడా స్వామివారిని అనుగమించి స్నానంచేసారు. మఠ పరివారం దశదినమున ఎందరో పేదసాదలకు అన్న, వస్త్రదానమును, వేదపండితులకు గౌరవములను ఆచరించారు. స్వామివారి పూర్వాశ్రమ తండ్రిగారు పరమపదించిన సమయమున కూడా స్వామి కేవలం మౌనమునే ఆశ్రయించిరి. (24 జూలై 1929). శ్రీవారి వంటి మహితాత్ములను ఈ జాతికి అందించిన ఆ దంపతులకు ఈ జాతి ఏమిచ్చి ఋణం తీర్చుకోగలదు? కేవలం స్వచ్ఛమైన మనస్సుతో రెండుచేతులు జోడించి నమస్సులు అర్పించడం తప్ప. జూలై మాసంలో 'నగరి' దగ్గరలోని 'బుగ్గ' అనే క్షేత్రంలో కాశీవిశ్వనాథుని, ప్రయాగ మాధవుని ఆలయాల చెంత స్వామి చాతుర్మాస్యం చేసారు. ఇక్కడ ఉన్న సమయంలోనే ఇప్పటి చెన్నై(మద్రాసు) భక్తులెందరో సమూహంగా స్వామి చెంతకు వచ్చి స్వామివారిని చెన్నై విజయం చేయవలసిందిగా ఎంతో ప్రార్థనాపూర్వకంగా వేడుకున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం జాతీయరహదారి మీదుగా స్వామి యాత్ర సాగినప్పటికిని చెన్నైలో స్వామి విడిది చేయలేదు. ఎంతో ఆత్రుత, ఆర్ద్రతలతో వేడుకున్న భక్తుల అభీష్టమును కాదనలేని స్వామి చెన్నై పట్టణానికి సెప్టెంబరు 28, 1932వ సం॥లో వేంచేసారు. వేలాది భక్తులు మైలాపూర్-చర్చి రోడ్డులో స్వామివారికై వేచి ప్రేమ కుసుమాల తివాచీ పరచి స్వాగతం పలికారు. స్వామివారు మైలాపూర్‌లోని సంస్కృత కళాశాలలో విడిది చేసారు. నాలుగు నెలలపాటు స్వామి చెన్నైలో ఉన్నారు.

స్వామివారి ఆగమనాన్ని పురస్కరించుకొని చెన్నై నగర కార్పొరేషన్ అధికారిక స్వాగతాన్ని పలికింది. ఆస్తిక జనులే కాక, నాస్తిక జనులు కూడా కొనియాడే స్వామివారికి కుల, మతభేదాలు లేకుండా ఏకవాక్కున అధికారిక స్వాగతపత్రం తయారుచేయబడింది. ధర్మస్వరూపులైన స్వామి – దైవ సంబంధమైన కార్యక్రమము కాదు కనుక తాము అక్కడకు (కార్పొరేషన్‌కు) రాలేమని సున్నితంగా తిరస్కరించారు. ఆ సంవత్సరం నవరాత్రి ఉత్సవాలు చెన్నైలోనే జరిగాయి. తొమ్మిది రోజులు స్వామి పూర్తి మౌనంలో ఉన్నారు. వేదపారాయణము, రామాయణ, భాగవత, గీతా పారాయణలు, చండీ,



దృష్టిలో ఉంచుకొని, వద్దని వేడుకున్నారు. ఇరవై మంది అంతేవాసులతో కలసి, స్వామివారు పిచ్చిమొక్కలతో, ముళ్ళతో దుర్భేద్యంగా ఉన్న కైలాసపర్వత ప్రదక్షిణను ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభించి అర్ధరాత్రికి సంపూర్ణం చేసారు. అంతేవాసులు అలసిపోగా, స్వామివారి పాదాలు వేడిబొబ్బలతో పొంగిపోయాయి. శారీరక శ్రమకు ఎన్నడూ వెరవక, రాబోయే తరాలకు ఆదర్శంగా నిలిచే మహోన్నత వ్యక్తిత్వం కదా శ్రీవారిది. కాళహస్తి మహారాజుగారి ప్రార్థన మేరకు పరంపరాగతంగా వస్తున్న రాజసింహాసనంపై శ్రీవారు కొన్ని నిమిషాలు ఆసీనులయ్యారు. పూర్వ పీఠాధీశులు మహాదేవేంద్రసరస్వతీస్వామివారి తర్వాత మరలా స్వామి ఆసీనులైన ఆ దృశ్యం చూసి అందరూ సంతసించారు.

1932వ సం॥ మార్చి 13వ తేదీన కలియుగ దైవమైన తిరుమలేశుని సన్నిధికి పయనమయి తిరుపతి చేరారు స్వామి. తిరుపతి దక్షిణద్వారాన ప్రజలు, పురప్రముఖులు, అధికార, అనధికారులంతా పూర్ణకుంభంతో స్వామికి స్వాగతం పలికారు. పల్లకీలో స్వామివారిని ఆసీనులను చేసి ఉత్సవంగా సాగిన ఆ సంరంభం గోవిందరాజస్వామి ఆలయంలో స్వామివారికి పరమాచార్యుల పూజాదికంతో ముగిసింది. తిరుపతిలో ఉన్నన్ని రోజులు స్వామివారు సరళ తెలుగులో చేసిన సత్సంగాలు అందరికీ ఋజుమార్గంలో, సత్యపథంలో ఎలా సాగాలో తెలియచెప్పాయి, దారిచూపాయి. కాలినడకన తిరుమల చేరిన స్వామి మూడురోజులు తిరుమలలో ఉండి వేంకటేశ్వరుని సేవలలో గడిపారు. ఆలయ మర్యాదలు స్వామి అందుకోవడం, తిరుమల ఆలయసిబ్బంది స్వామి చేతుల మీదుగా నూతన వస్త్రాలను ప్రసాదంగా అందుకోవడం – తిరుగు కాలినడకన ఎందరో భిక్షార్థులు స్వామి నుండి దానాలను పొందడం – స్వామివారు పాపనాశన, ఆకాశగంగలో స్నానమాచరించడం జరిగాయి. వేంకటగిరి, కార్వేటి నగరంలో కొద్దికాలం విడిది చేసి, మహారాజులు, ప్రజల అభ్యర్థనను గౌరవించి ఆశీర్వదించిన పిమ్మట స్వామి ‘నగరి’లో ఉన్నారు. ‘నగరి’లో పండితులందరి మధ్య ఆసీనులై ‘వేదాంతము’పై చర్చ జరుగుతున్న సమయంలో కుంభకోణం నుండి వచ్చిన టెలిగ్రాము నందుకొని మఠ మేనేజరు స్వామివారి సముఖానికి వచ్చాడు. అతను ఏ విషయమును తెలుపక ముందే స్వామి “ఆ టెలిగ్రాము కుంభకోణము నుండి వచ్చినదా?” అని ప్రశ్నించారు. అవునని సమాధానమిచ్చాడు మేనేజరు. కొంత సమయం స్వామి మౌనం వహించారు. అక్కడున్న పండితులనుద్దేశించి, “సన్యాసధర్మం స్వీకరించిన వ్యక్తి– తమ తల్లి మరణిస్తే ఏమి చేయాలో తెలుపగలరు” అని అడిగారు.





ఉంటుంది?

**భక్తుడు :** గురువు మాపై దృష్టి సారించకపోతే మేము ఆయనను చూసినా అది నిజమైన దర్శనం కాదు కదా!

**గురువుగారు :** (గురువుగారు కళ్ళు పెద్దవి చేసి సూటిగా చూస్తూ...) గురువు ఈ విధంగానే మిమ్మల్ని చూడాలా? (నవ్వులు...) కాదు! ఆయనకు ఎన్నో మార్గాలున్నాయి. మనం ఆయనను ఒక విధంగానే చూడగలం. కానీ ఆయన మనల్ని చూడటానికి వెయ్యి విధాలున్నాయి.

**భక్తుడు :** ఎంత గొప్పగా ఉంది, గురువుగారూ!

**గురువుగారు :** మనకు కేవలం రెండు కళ్ళు మాత్రమే ఉన్నాయి. కానీ బాబాకు వేలాది కళ్ళు, లెక్కలేనన్ని కళ్ళు.

**భక్తుడు :** గురువుగారూ, ఇందాక మీరు అలా ‘కావడం’ (becoming) గురించి చెప్పారు. అది హామీనా?

**గురువుగారు :** అవును, అది రాజీ లేని ఖచ్చితమైన హామీ.

**భక్తుడు :** గురువుగారూ! దివ్యదృష్టి అంటే ఏమిటి?

**గురువుగారు :** ప్రతిదానిలోనూ దివ్యత్వాన్ని దర్శించగలిగేదే దివ్యదృష్టి. సద్గురువు అంతటా దివ్యత్వాన్ని దర్శిస్తారు. అందుకనే ఆయన చూపు దివ్యమైనది. **మీరు ఆయనను దివ్యస్వరూపంగా చూడగలిగితే, అది కూడా దివ్యదృష్టే.**

**భక్తుడు :** సద్గురువు మనల్ని ప్రేమించినట్లుగా మనం వారిని ప్రేమించగలమా? గురువుగారూ!

**గురువుగారు :** అవును, ప్రేమించగలం. ఆయనతో మీరు ఒక్కటయినప్పుడు అది సాధ్యమవుతుంది. అయినా ఆయన మనల్ని ఎందుకు ప్రేమించాలి? ఆయన మనల్ని అంతగా ప్రేమించడానికి మన దగ్గర అంత ప్రత్యేకమైన విషయమేదైనా ఉందా? ఏమీ లేదు. ప్రతి మనిషి అన్నింటికన్నా ఎక్కువగా తనను తానే ప్రేమించుకొంటాడు. మన పరిమితమైన అస్తిత్వం వల్ల మనలో అనేక భావాలు కలుగుతాయి. అది ప్రేమో, ద్వేషమో, మరొకటో, మరొకటో... కానీ సద్గురువు మాత్రం అన్నింటిలోనూ తమను తామే చూసుకుంటారు. మనకు ఆయన మనల్ని ప్రేమిస్తున్నట్లు కనిపిస్తుంది, కానీ ఆయనకు మాత్రం తమను తామే ప్రేమించుకుంటున్నట్లు ఉంటుంది. ఆయన సమస్తాన్ని తమ స్వరూపంగా చూస్తారు. ఆయన చూపే దానికి నిదర్శనం.



ఆ చూపును వర్ణించడానికి సరైన ఉపమానంగానీ, ఉదాహరణగానీ ఖచ్చితంగా ఇవ్వలేము. కానీ కనీసం రవ్వంతైనా అర్థం చేసుకోవడానికి నేను ఒక ఉదాహరణ చెపుతాను. అప్పుడే పుట్టిన తన బిడ్డను తొలిసారి తల్లి చూసే చూపు ఎలా ఉంటుందో ఊహించండి. అప్పటివరకు ఆ బిడ్డ ఆమెలో భాగం, ఆమె శరీరంలో ఒక భాగం, ఆమె నుండి వేరు కాదు. బిడ్డ పుట్టగానే ఆ తల్లి చూసే మొదటిచూపు ఎలా ఉంటుందంటే, తనలోని భాగాన్నే తాను చూసుకుంటున్నట్లుగా ఉంటుంది. బిడ్డ ఏడుస్తుంది, పాలు అడుగుతుంది... నెమ్మదిగా వాళ్ళ మధ్య ఇంటరాక్షన్ మొదలవుతుంది. క్రమేణా ఆ చూపులో తొలి అనుభూతి, గాఢత, ఏకత్వానుభవం తగ్గిపోతాయి.

**ఏ చూపు అయితే అన్నింటినీ, అందరినీ తనలోని ఒక భాగంగా చూడగలదో అదే దివ్యదృష్టి.** దేనిని చూసినా "అది కూడా నేనే, నాకంటే వేరు కాదు" అని అనుభూతి చెందుతూ, అలా చూడగలగడాన్ని హం-స, సో-హం అంటారు, సో-అహం అంటే "అది నేనే". అది ఏదైనా కానివ్వండి, అది నేనే.

**భక్తుడు :** సాధారణమైన లౌకిక ప్రపంచానికి, దివ్యమైన క్షణాలలో (దర్శన సమయంలో) మేము చూసే ప్రపంచానికి గల పరస్పర వైరుధ్యం నాకు ఆసక్తిగా, చిత్రంగా అనిపిస్తుంది. దర్శన సమయంలో మేమంతా ఎంతో భక్తి ప్రపత్తులతో ఉంటాము, దర్శనం అయిపోగానే లౌకిక జీవితం తిరిగి మొదలవుతుంది.

**గురువుగారు :** అది మంచిదే, కనీసం ఆ కొన్ని నిమిషాలైనా మనం ఆ దివ్యత్వాన్ని అనుభూతి చెందగలుగుతున్నాము. మనం ఎంత మేర లౌకికంగా, ప్రాపంచికంగా ఉంటామో అంతగా మనకు ఆ వైరుధ్యము, తేడా తెలుస్తుంది.

**భక్తుడు :** దర్శన సమయాలలో అనుభవమయ్యే ఆ దివ్యత్వాన్ని మా ప్రాపంచిక జీవితంలో ఎలా అనుభవంలోకి తెచ్చుకోవాలి?

**గురువుగారు :** అదంతా మీరు ఇక్కడ ఎందుకున్నారు అనే అంశం మీద ఆధారపడి ఉంటుంది. దర్శన సమయంలో ఆ కొద్దిక్షణాలపాటు మీకు అనుభవమయ్యే దానిని మరింతగా అనుభవంలోకి తెచ్చుకోవడం మీ లక్ష్యమైతే, దాన్ని సాధ్యమైనంత ఎక్కువ సమయం నిలుపుకోవడానికి ప్రయత్నించండి. ఆ అనుభూతిని పెంచుకోవడానికి రకరకాల వ్యక్తులకు రకరకాల మార్గాలు, పద్ధతులు ఉంటాయి.





సద్గురుపథగాములకు జీవితము నిత్యకళ్యాణము కాగలదు.

శ్రీవారు ఎన్నడూ అసాధారణ, అలౌకిక లీలలను ప్రదర్శించేవారు కారు. కేవలం తాము భగవంతునికి, ఆదిశంకర పరంపరకు చెందిన గురుచంద్రులకు సేవకులుగా, సచ్ఛిష్యులుగానే వర్తించేవారు. వారిని ఆశ్రయించిన ఏ ఒక్క జీవిని కడతేర్చకుండా విడిచిన సందర్భం లేదని భక్తజనుల ప్రేమానుభవం.

కరుణాసముద్రులైన స్వామికి వారి పీఠాధిపత్యం ఎన్నడూ అడ్డంకి కాలేదన్నది నిర్వివాదాంశం. స్వామికి అలంకరించే మల్లెమాలలో వారి చరణాలను తాకే చోట చక్కటి 'బంతి' పువ్వును కూర్చుతాము కదా! ఇదిగో ఆ 'చిన్న బంతి' – స్వామి ప్రేమతో చేసిన 'మాటామంతీ!'.

ఒకనాడు 'పోలియో'తో ఇబ్బంది పడుతున్న పదేండ్ల పాప తన తల్లిదండ్రులతో పరమాచార్యులు వసించే కంచి పీఠానికి చేరింది. అయితే స్వామి ఉన్న ప్రాంగణానికి చేరడం ఇబ్బంది అవడంతో కారులోనే ఉండిపోయింది. తల్లిదండ్రులు ఆమెను కారులో వదిలి శ్రీవారి దర్శనానికి వెళ్లారు. కానీ ఆయన అక్కడ లేరు. హఠాత్తుగా అదృశ్యమై, ఎక్కడికి వెళ్ళారో ఎవ్వరికీ అర్థం కాలేదు. ఆ విశాల పీఠ ఆవరణలో స్వామి జాడకై అంతేవాసులంతా కలయచూసారు. ఎక్కడా కనపడలేదు స్వామి. ఆ దంపతుల కారు ఎక్కడ ఆగిందో అక్కడికే వెళ్ళి, ఆ చిన్నారితో మాట్లాడుతూ దర్శనమిచ్చారు స్వామి. ఆ పసిపాపతో ఏం మాట్లాడారో, ఏమి చెప్పారో ఎవరికెరుక! అందరినీ ఆ తల్లి 'కామాక్షి'గా దర్శిస్తారు కదా! శ్రీవారి చేతి ప్రసాదాన్ని రోగవశమైన కాళ్ళకు రాస్తూ, రాస్తూ మెల్లగా ఆ చిన్నారి పోలియో నుండి విముక్తి పొందింది. ఆధునిక వైద్యులందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తింది ఆ చిన్నారి. సద్గురు స్పర్శ, సద్గురు ప్రసాదం పొందిన ఆపన్నులు – ఆనంద జలధిలో నిలవడంలో ఆశ్చర్యమేముంది? ఇక మన 'కంచి' కథను కొనసాగిద్దాం.

1932వ సం॥ మార్చి నెలలో స్వామి స్వర్ణముఖి తీరాన ఉన్న పంచభూత స్థలాలలో ఒకటైన శ్రీకాళహస్తి క్షేత్రానికి వేంచేసారు. కాళహస్తి మహారాజు స్వామివారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. శ్రీకాళహస్తీశ్వరుని సేవను, చంద్రమౌళీశ్వర సేవను స్వామివారి చేతుల మీదుగా జరగడాన్ని వీక్షించిన పురజనులు సంతోషసాగరంలో పరవశులయ్యారు. వారం రోజుల శ్రీవారి విడిదిలో వారు కైలాస పర్వత ప్రదక్షిణ చేసారు పురజనులు. అక్కడి మహారాజు–వేసవి తీవ్రతను, కష్టతరమైన మార్గాన్ని



## గురుకృపాలహరి

**శాన్తా మహాన్తో నివసన్తి సన్తో, వసన్తవ ల్లోకహితం చరన్తః**
**తీర్ణాః స్వయం భీమభవార్ణవం జనా, న హేతు నాన్యానపి తారయన్తః**

"వసంత ఋతువు సకల చరాచర సృష్టికోటికంతటకీ ఎలా హితకరంగా ఉంటుందో అలాగే కొందరు శాంతచిత్తులైన మహాత్ములు భీకర సంసార సాగరాన్ని తాము తరించి, ఇతరులు తరించడానికి సహాయపడతారు" అంటారు ఆదిశంకరులు వివేకచూడామణిలో. తరింపచేయడానికి తరలివచ్చిన దయాళువు గురువు. మనిషి తన అంతులేని కాంక్షల కర్బనవాయుక్షేత్రంలో ఉక్కిరిబిక్కిరి అవుతున్న క్షణాన అడగకుండానే అనంతప్రేమతో అరుదెంచిన అమృతమూర్తి గురువు. గురువనే ప్రేమానుగ్రహ చల్లని తెమ్మెర 'ప్రేమ' అనే ఔషధీగుణం కలిగిన ప్రాణవాయువు. మనిషి మానసంలో వ్రేళ్ళూనుకుంటున్న చెడు తలపుల కలుపును తొలగించి, 'ప్రేమ' బీజాలను నాటి, 'భక్తి' మళ్ళుగా మలచి, 'ముక్తి' పంటను పండించడానికి ఆరుగాలం శ్రమించే రైతు-గురువు. 'గురువు'ను మనం గుర్తించడం కాదు, జన్మజన్మలకు మనలను గుర్తుంచుకొని గమ్యం చేర్చేవరకు విశ్రమించని దైవస్వరూపం-గురువు. చెవిలో మంత్రాన్ని ఉపదేశించడమే పనిగా పెట్టుకొనక, ఆనందజీవన తంత్రాన్ని తమ జీవితగమనం ద్వారా, ఆచరణాత్మక అభివ్యక్తీకరణ ద్వారా తెలియచెప్పే యోగిపుంగవులు-గురుచంద్రులు.

ఈనాడు పూజ్యచంద్రశేఖరసరస్వతీస్వామివారి దివ్యచరితాన్ని 'గురుకృప'తో పంచుకోవడం కేవలం మా గురుచంద్రుల అనుగ్రహమే. పరమాచార్యులు జన్మించి 125 వసంతాలు గడుస్తున్న ఈ శుభతరుణంలో వారి ఆచరణలు సద్భక్తులకు నేటికీ అనుసరణీయములే! శ్రీవారి వదనం అత్యంత కరుణాతరంగితం. శ్రీవారి మాట సద్గురుభక్తులకు వేదవాక్కే. శ్రీవారిలీలలు గురుచరణాసక్తులకు గురువు గొప్పతనాన్ని అనుక్షణం గుర్తు చేసే సింహనాదాలే! శ్రీవారి జీవనవిధానం ఉన్నతమైన ఆలోచనా విధానానికి-నిరాడంబర జీవనశైలికి మానవులందరికీ చుక్కాని వంటిది. శ్రీవారి మానసము అత్యంత లోతైనది, కరుణా పూర్ణమయినది-మరియు బిడ్డలను సరియైన మార్గమున నడిపించే క్రమమున అంతియే కఠినమైనదని చెప్పుటలో అతిశయోక్తి లేదు. ఆపన్నులను ఆదుకొన అవనికి అరుదెంచిన ఆ అమృతమూర్తి చరితమును అవధరించి, ఆకళింపు చేసుకొని, అనుసరించిన





దానిని పెంచుకోవడానికి, "ఇదీ మార్గం, అదీ మార్గం" అని ఒక ప్రత్యేకమైన మార్గమంటూ లేదు. ఒకవేళ మీకు దాన్ని పెంచుకోవాలని లేకపోయినా, కనీసం ఇతరులను ఇబ్బందిపెట్టకుండా ఉన్నా చాలు.

మీరు ఇక్కడ ఏ లక్ష్యంతో ఉన్నారు అనే దానిమీదనే అంతా ఆధారపడి ఉంటుంది. సాధారణంగా అందరూ ఆ విషయాన్ని మర్చిపోతారు. ఒకవేళ నేను మీకు, "మీరు ఇలా నడుచుకోవాలి" అని చెప్పాననుకోండి. అది ఒక తంతులాగా మారుతుంది. అప్పుడు దానివలన ఎటువంటి ప్రయోజనం ఉండదు. మీరన్నట్లుగా దివ్యానుభూతికి, ఐహిక జీవితానికి తేడా ఉంది. కానీ, దర్శన సమయంలోని ఆ అనుభూతిని ఎంతగా వీలైతే అంతగా నిలుపుకొని ఆ తేడా లేకుండా చేసుకోవడమే మన లక్ష్యం. మనకు ఇక ప్రాపంచిక జీవితానికి, పారమార్థిక జీవితానికి తేడా అనేది కనిపించకూడదు. అప్పుడు ప్రాపంచికం పారమార్థికమవుతుంది, పారమార్థికం ప్రాపంచికంగా అనిపిస్తుంది. ఆ అత్యున్నత భావోద్వేగస్థితిలో అంతా ఒకటిగానే ఉంటుంది.

**ఎవరైనా నా దగ్గరకు వస్తే అది బాబా సంకల్పమే, నా సంకల్పం కాదు. నాకు సాధ్యమైనంత మేరకు వారిని దూరంగా ఉంచడానికే ప్రయత్నిస్తాను. (నవ్వులు....) అయినా కూడా వాళ్ళు వచ్చారంటే, వారిని నా దగ్గరకు తీసుకొనివచ్చేది బాబా మహిమే, నేను దానిని ఆనందంగా తీసుకుంటాను. నేను వారిని చూసినప్పుడు నాకు బాబా మహిమ కనబడుతుంది, వారిలో నేను బాబాను చూస్తాను.**

ఎప్పుడూ అది నాకు పురుషసూక్తంలో చెప్పిన "సహస్రశీర్షా పురుషః సహస్రాక్ష సహస్రపాత్" అనే శ్లోకాన్ని గుర్తుకు తెస్తుంది. సహస్ర శిరస్సులు, సహస్ర కరములు, సహస్ర పాదములు కలిగిన ఆ పురుషుడు-ఆ బాబా-నాకు దర్శనం అనుగ్రహించడానికి వచ్చినట్లు అనిపిస్తుంది. నాకు అది ఆనందానుభూతినిస్తుంది. నేను ఒకరికి సాయం చేస్తున్నాను అనే భ్రమ నాకు లేదు. బాబా లీలలను నేను ఆస్వాదిస్తున్నాను. అంతే! నేను నిజం చెబుతున్నాను, మీకు సాయం చేసేది బాబానే, నేను కాదు.

**భక్తుడు** : గురువుగారూ, అన్నింటిలోనూ బాబాను చూడటం ఎలా?

**గురువుగారు :** నేను మిమ్మల్ని అన్నింటిలోనూ బాబాను చూడమని చెప్పడం లేదు. "అన్ని జీవులలోనూ నేనున్నాను" అని బాబా అన్నారు. అది గుర్తుపెట్టుకుంటే చాలు. మన మనసులో బాబా పట్ల ఉండే



భావనను ఇతరులమీద ఆపాదించడానికి ప్రయత్నం చేస్తూ బాబా, బాబా, బాబా అని అనడం కాదు. అది కాదు. (నవ్వులు...) మనం ఇతరులతో వ్యవహరిస్తున్నప్పుడు ప్రతి ప్రాణిలోనూ బాబా ఉన్నారు అన్న ఎరుక ఉంటే చాలు. ఆ ఎరుక లేకపోయినా ఫర్వాలేదు, ఇబ్బందేం లేదు. ముందు మీలో బాబాను చూడటానికి ప్రయత్నించండి, తరువాత అందరిలో ఉన్న బాబాను చూడటానికి ప్రయత్నిద్దాం. మనలో ఉన్న బాబానే చూడలేనప్పుడు, ఇతరులలో ఉన్న బాబాను ఏం చూడగలం? ప్రతి జీవిలోనూ బాబా ఉన్నప్పుడు, ఆయన మనలో మాత్రం ఉండరా? ఆయన మనలోనే ఉంటే, ఆయన మనలో ఎలా ఉన్నారు? ఎక్కడ ఉన్నారు? ఎక్కడ దాగి ఉన్నారు? దానిని తెలుసుకోవడానికి ప్రయత్నించండి. ఆ తర్వాత అందరి హృదయాలలో ఉన్న బాబాను తెలుసుకోవడానికి ప్రయత్నించవచ్చు.

"అన్ని జీవులలోనూ నేను ఉన్నాను" అని బాబా చెప్పింది నిజమే అయితే, అసలు మన హృదయం ఆయన ఉండటానికి అనువుగా ఉందా? కాబట్టి ముందు హృదయాన్ని శుభ్రం చేసుకోండి. ఎలాగైతే నేను వచ్చినప్పుడు, ఫ్లాట్ అంతా శుభ్రం చేసి, పూలు పెట్టి సిద్ధం చేస్తారో అలాగే మీ హృదయాన్ని కూడా సిద్ధం చేసుకోవడానికి ప్రయత్నించండి.

**భక్తుడు** : మరి హృదయాలను ఎలా శుభ్రపరచుకోవాలి?

**గురువుగారు :** నేను వచ్చినప్పుడు మీరు ఈ ఫ్లాట్‌ని (ఇంటిని) ఎలా శుభ్రం చేస్తారు? ఎలా ఉంటే నాకు ఇష్టమో మీకు తెలుసు. ఉదాహరణకు మస్కిటో రిపెల్లెంట్ (దోమల నివారణ మందు) నాకు పడదని మీకు తెలుసు కాబట్టి మీరు ఆ చుట్టుప్రక్కల అటువంటివేమీ లేకుండా చూస్తారు. ఇలాంటివి చాలా విషయాలు ఉన్నాయి. బాబాకు ఇష్టమైనవి ఏమిటో మీకు తెలుసు. ఆయనకు ఇష్టంలేనివాటిని తొలగించుకోవడానికి ప్రయత్నించండి. మీరు వాటిని తొలగించుకుంటే, అప్పుడు బాబా వచ్చి ఆనందంగా మీ హృదయాలలో ఉంటారు. అప్పుడు మీరు ఆయనను ప్రతిరోజూ చూడవచ్చు, నచ్చినప్పుడు మాట్లాడవచ్చు, దర్శించుకోవచ్చు. బాబా వచ్చి (గురువుగారు తమ హృదయంకేసి చూపుతూ..) ఇక్కడ, మీ స్వంత ఫ్లాట్‌లో ఉంటారు.

**భక్తుడు** : గురువుగారూ! మిమ్మల్ని వీలైనన్నిసార్లు దర్శించుకోవాలని ఉంటుంది. మీరు అలా నడిచి వెళుతున్నప్పుడు, (దర్శన సమయంలో) మీరు ఆగి నా వైపు చూడాలంటే నేనేం చేయాలి?





**గురువుగారు :** మనం ఒక పూదోటలో నడుస్తున్నపుడు పువ్వులు తాజాగా ఉంటే కాసేపు నిలబడి చూడాలనుకోవటం సహజం. ఆ పువ్వులలోని తాజాదనం పోతే, ఇక అక్కడ చూడటానికి ఏముంటుంది? అందుకని మీరు ఆ వాడిపోయిన పువ్వుల్లా ఉండవద్దు. ఎప్పుడూ ఆ తాజాదనాన్ని నిలుపుకోండి. అప్పుడు నేను ఆగి మిమ్మల్ని చూసేలా బాబా చేస్తారు. ఎందుకంటే, నేను మీలో చూసేది ఆ తాజాదనాన్ని, అలా వికసించడాన్ని, ఆ సారాన్నే, ఆ పరిమళాన్నే. మీరు సీనియర్ అయినప్పటికీ మీలో ఆ తాజాదనం పోకూడదు. మీరు వాడిపోయిన పువ్వులా ఉండాలనుకుంటున్నారా? లేక వికసిస్తూ, పరిమళాలు వెదజల్లే పువ్వులా ఉండాలనుకుంటున్నారా?

**మన మనస్సులు బాబా పాదాల వద్ద సమర్పించే వికసించిన పువ్వుల్లా ఉండాలి.** అవి ఎండిపోయి, వాడిపోయి ఉండకూడదు. దర్శనానికి వచ్చిన ప్రతిసారీ అదే మొదటి దర్శనంగా అనిపించాలి. అప్పుడు మీరు, "మేము సీనియర్స్, వాళ్ళు క్రొత్తవాళ్ళు, మేము ఇలాగ, వాళ్ళు అలాగ..." అనే వాటి నుంచి బయటపడతారు. ఇలాంటివన్నీ తీక్షణమైన సూర్యకిరణాల వంటివి. అవి పువ్వులను త్వరగా వాడిపోయి, ఎండిపోయేలా చేస్తాయి. ఎవ్వరికీ కూడా వారు సీనియర్స్ అనే భావం ఉండకూడదు. ఒక్కసారి సీనియర్ అని అనుకున్నామా, మనం రిటైర్మెంట్‌కి సిద్ధంగా ఉన్నామని అర్థం! (గురువుగారు నవ్వుతూ...) ఆ తాజాదనాన్ని కాపాడుకోండి, ప్రతిసారీ అదే మొదటిసారవ్వాలి.

**రాముని రూపాన్ని వర్ణిస్తూ, "క్షణక్షణే యన్నవతా రమణీయ రూపం" అంటారు వాల్మీకి.** అంటే క్షణక్షణే – ప్రతి క్షణమూ, అనుక్షణమూ; యన్నవతా – అది నవ్యమైనది, నిత్యనూతనమైనది; రమణీయ రూపం – రాముని మనోహర రూపం. అంటే మనం రాముని రూపాన్ని ఎప్పుడు చూసినా క్రొత్తగానే ఉంటుంది, మనకు విసుగు అనిపించదు. అలానే బాబా రూపం ప్రతిక్షణం ఎంతో అందంగా, నిత్యనూతనంగా, నిరంతరం మారుతూ ఉండి ప్రతిసారీ మొదటిసారి చూస్తున్నట్లుగానే ఉంటుంది. ఈ క్షణక్షణే యన్నవతా **– ఈ నిత్యనూతనత్వం మీ జీవితం మొత్తానికి, మీ ఆధ్యాత్మిక అనుభవానికి విస్తరించాలి. ప్రతిక్షణం నూతనమై, సచేతనమై, తాజాదనంతో నిండిపోవాలి. అప్పుడు మీరు నిజంగా నాతో, బాబాతో లేదా ఆ సత్‌పదార్థంతో – మీరు దానిని ఎలా పిలిచినా సరే – దానితో సాంగత్యంలో ఉన్నట్లే లెక్క. ఆ నవ్యత్వాన్ని, ఆ తాజాదనాన్ని అనుభూతి చెందగలగడమే నిజమైన దర్శనం.**

– శరచ్చంద్రికలు